# విలేఖరులు కావలెను



తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా టుడే తెలంగాణ తెలుగు దినపత్రికకు రిపోర్టర్లు కావలెను. అనుభవం ఆసక్తి గలవారు సంప్రదించండి

98665 32777

todaytelangananews6@gmail.com
www.todaytelangananews.com



TO-DAY TELANGANA
Telugu News Paper

# టుడే తెలంగాణ

తెలుగు దినపత్రిక — నిజం మా నైజం


**పంచాంగం - 30 అక్టోబర్ 2025 - గురువారం**

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం
దక్షిణాయనం - శరత్ ఋతువు
కార్తీక మాసం - శుక్లపక్షం
సూర్యోదయం - ఉ. 6:17
సూర్యాస్తమయం - సా. 5:41
తిథి - అష్టమి ఉ. 10:03 వరకు
తరువాత నవమి
సంస్కృత వారం - బృహస్పతి వాసరః
నక్షత్రం - శ్రవణ సా. 6:19 వరకు
తరువాత ధనిష్ఠ
యోగం - శూల ఉ. 7:16 వరకు
కరణం - బవ ఉ. 10:03 వరకు, బవ ఉ. 10:03 వరకు
వర్జ్యం - రా. 10:36 నుండి రా. 12:13 వరకు
దుర్ముహూర్తం - ఉ. 10:05 నుండి ఉ. 10:51 వరకు, మ. 2:39 నుండి మ. 3:24 వరకు
రాహుకాలం - మ. 1:25 నుండి మ. 2:50 వరకు
యమగండం - ఉ. 6:17 నుండి ఉ. 7:43 వరకు
గుళికాకాలం - ఉ. 9:08 నుండి ఉ. 10:34 వరకు
బ్రహ్మ ముహూర్తం - తె. 4:41 నుండి తె. 5:29 వరకు
అమృత ఘడియలు - ఉ. 7:56 నుండి ఉ. 9:37 వరకు
అభిజిత్ ముహూర్తం - ఉ. 11:36 నుండి మ. 12:22 వరకు


సంపుటి: 3 సంచిక: 37 www.todaytelangananews.com తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ గురువారం, అక్టోబర్ 30 2025 పేజీలు: 8 వెల: రూ. 5/-

Published from , Suryapet, Nalgonda, Khammam, Bhadradri Kothagudem, Hyderabad, Ranga reddy, Nizamabad, Adilabad ,



# రఫేల్ యుద్ధ విమానంలో విహరించిన రాష్ట్రపతి

- రాష్ట్రపతి ముర్ముతో రఫేల్ రాణి శివాంగీ సింగ్




# సిఎం, పిఎం సీటు ఖాళీగా లేదు

- తేజస్వీ, రాహుల్‌కు నిరాశ తప్పదు
- బీహార్ ఎన్నికల ప్రచారంలో అమిత్ షా




పట్నా, అక్టోబర్ 29 : బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల తేదీ సమీపిస్తోన్న నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. ఎన్డీయే, ఆర్జేడీ నేతృత్వంలోని మహాగఠ్‌బంధన్ అధికారాన్ని చేజిక్కించు కోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. విపక్ష కూటమి సీఎం అభ్యర్థి తేజస్వీ యాదవ్ అని ఇప్పటికే ప్రకటన రాగా.. ఎన్డీయే ముఖ్యమంత్రి అభ్యర్థిపై మాత్రం స్పష్టత లేదు. దానిపైనే మిగతా2లో...

# మొంథా ప్రభావంతో తెలంగాణలో వర్షాలు

**ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాట్లు చేయండి**

**అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సిఎం ఆదేశం**





హైదరాబాద్,అక్టోబర్29: మొంథా తుపాను తీవ్ర వాయుగుండంగా మారి భారీ వర్షాలు కురుస్తున్నాయి. తెలంగాణలో కూడా దాని ప్రభావం తీవ్రంగా ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తీరం దాటిన తుఫాన్ భద్రాద్రి కొత్తగూడం మీదుగా తెలంగాణలో ప్రవేశించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తెలంగాణలో వాయుగుండం ప్రభావంపై సీఎం అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకొని.. దిశానిర్దేశం చేశారు. పలు చోట్ల కల్లాల్లో ధాన్యం ఆరబోసినందున ఎటువంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లోనూ తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల్లో ప్రభావం ఎక్కువగా ఉండటంతో పాటు.. హైదరాబాద్, ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తున్నందున అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. గోల్కొండ, కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లు నిలిచిపోవడం.. పలు రైళ్లను దారి మళ్లించినందున ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మొంథా తుపాను ప్రభావం ఎక్కువగా ఉన్న జిల్లాల్లో ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు సమన్వయం చేసుకోవాలని... కలెక్టర్లు ఆయా బృందాలకు దిశా నిర్దేశర చేయాలని సూచించారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని.. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సహాయక శిబిరాలకు తరలించాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రాణ, ఆస్తి, పశు నష్టం లేకండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్‌లో మిగతా2లో...

# తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఉచిత రేషన్

**అధికారులను ఆదేశించిన డిప్యూటి సిఎం**



అమరావతి, అక్టోబర్ 29 :తుపాను ప్రభావిత ప్రాంత ప్రజలకు నిత్యావసర సరుకులను ఉచితంగా పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. తుపాను బాధిత కుటుంబానికి 25 కేజీల చొప్పున బియ్యాన్ని ఉచితంగా ఇవ్వాలని ఆదేశించింది. నిత్యావసర సరుకుల పంపిణీపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సామాజిక మిగతా2లో...

# మరో 51మంది మావోల లొంగుబాటు




# బీహార్‌లో రిమోట్ కంట్రోల్ పాలన

- నితీశ్‌ను ముందు పెట్టి నడుపుతున్న బిజెపి
- ఎన్నికల ప్రచారంలో రాహుల్ విమర్శలు



పాట్నా, అక్టోబర్ 29 : నీతీశ్ కుమార్‌ను ఎదురుగా పెట్టి బిహార్‌లో భాజపా రిమోట్ కంట్రోల్ సర్కారు ను నడుపుతోం దని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. భాజపా నేతృత్వంలోని కేంద్రం మిగతా2లో...

# 8వ వేతన సవరణ సంఘంతో గొప్ప నిర్ణయం

**కేబినేట్ నిర్ణయంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హర్షం**




# మూడు జిల్లాల్లో నేడు స్కూళ్లకు సెలవు




# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ

**కాంగ్రెస్ పార్టీ మైనార్టీ పాచిక**

**మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌కు మంత్రి పదవి**

**31న ప్రమాణ స్వీకారానికి రంగం సిద్ధం**

**గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కాంగ్రెస్ అధిష్టానం**

**సిఎం రేవంత్‌తో అజారుద్దీన్ భేటీ**





హైదరాబాద్, అక్టోబర్ 29 : జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ పాచిక పన్నుతోంది. ఇంతకాలం కేబినేట్‌లో మైనార్టీలకు చోటుదక్క లేదు. తాజాగా మహమ్మద్ అజహరుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించింది. శుక్రవారం తెలంగాణ మంత్రివర్గ విస్తరణ కార్యక్రమం జరగనుంది. అజహరు ద్దీన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు పార్టీ వర్గాల సమాచారం. ఈ మేరకు రాష్ట్రమంత్రి వర్గ విస్తరణకు ఏఐసీసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలిసింది. ఇదిలావుంటే తాజాగా అజారుద్దీన్‌ను సిఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలుసుకోవడం, వార్తలకు బలం చేకూరింది. తనకు మంత్రి పదవి ఇవ్వాలన్న నిర్ణయంపై ధన్యవాదాలు తెలిపినట్లు తెలుస్తోంది. మంత్రి వర్గ విస్తరణపై గత కొన్ని రోజులుగా ఏఐసీసీలో కసరత్తు జరుగుతోంది. ప్రస్తుతం రాష్ట్ర కేబినెట్‌లో 15 మంది ఉండగా.. మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశముంది. అయితే, ముస్లిం మైనార్టీ మిగతా2లో...



# అవసరమైతే తప్ప బయటకు రావద్దు

**వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయొద్దు**

**పంటల విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి**

**తుపాను ప్రభావం తగ్గే వరకు ప్రభుత్వ సూచనలు పాటించాలి**

**అధికారులతో సమీక్షించిన పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క**

హైదరాబాద్, అక్టోబర్ 29 : భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క సూచించారు. తుపాను ప్రభావంపై మహబూబాబాద్, ములుగు, అధికారులతో మంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పరిస్థి తులు సమీక్షిస్తూ అత్యవసర చర్యలకు అధికారులు సిద్ధంగా ఉం డాలన్నారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. పలు రైళ్లు నిలిచిపోయి నందున ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికా రులను ఆదేశించారు. తుపాను ప్రభావం తగ్గే వరకు ప్రజలు.. ప్రభుత్వ సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. మొంథా తుఫాను నేపథ్యం లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీతక్క దిశానిర్దే శం చేశారు. తుఫాను పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, మిగతా2లో...

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# రఫేల్ యుద్ధ విమానంలో విహరించిన రాష్ట్రపతి

**న్యూఢిల్లీ,అక్టోబర్ 29 :**

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము బుధవారం రఫేల్ యుద్ధ విమానంలో విహరించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. హరియాణాలోని అంబాలా వైమానిక స్థావరంలో దేశ ప్రథమ పౌరురాలు, త్రివిధ దళాల సుప్రీం కమాండర్ ద్రౌపది ముర్ము భారత వైమానికి దళానికి చెందిన రఫేల్ యుద్ధ విమానంలో విహరించారు. ముందుగా భద్రతా దళాల నుంచి సైనిక వందనం స్వీకరించారు. ఫ్లైయింగ్ సూట్ ధరించిన రాష్ట్రపతి ప్రస్తుతం రఫేల్ యుద్ధ విమానంలో గగన విహారం చేసారు. ఇందులో యుద్ధ విమాన పైలట్ శివాంగీ సింగ్‌తో దిగిన ఫొటో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో ఆమెని బంధించినట్లు పాక్ ప్రచారం చేయడంతో సింగ్ పేరు అప్పట్లో మార్మోగింది. పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సమయంలో దాయాది పాకిస్థాన్ సోషల్ మీడియాలో విపరీతంగా అసత్య ప్రచారం చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే భారత్‌కు చెందిన రఫేల్ సహా పలు యుద్ధ విమానాలను నేలకూల్చామని, ఓ మహిళా పైలట్‌ను బంధించామని పాక్ అబద్ధాలు ప్రచారం చేసింది. ఈ ప్రచారాన్ని భారత్ అప్పట్లోనే ఖండించింది. దీంతో నాడు శివాంగీ సింగ్ పేరు నెట్టింట తెగ వైరల్‌గా మారింది. ఇప్పుడు ఆమెతో రాష్ట్రపతి ముర్ము ఫొటో దిగడంతో శివాంగీ మరోసారి వార్తల్లో నిలిచారు. ఆమె కోసం నెటిజన్లు శోధిస్తున్నారు. సింగ్ స్వస్థలం వారణాసి. అక్కడే పాఠశాల విద్యాభ్యాసం పూర్తి చేసిన ఆమె.. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం లో డిగ్రీ పట్టా అందుకున్నారు. ఈ క్రమంలోనే ఎన్‌సీసీలో చేరారు. ఆపై 2016లో ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో శిక్షణ తీసుకున్నారు. చిన్నతనం నుంచీ పక్షిలా ఆకాశంలో ఎగరాలని కలలు కన్న ఆమె.. ఎప్పటికైనా పైలట్ అవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మొదటి దశ యుద్ధ విమాన పైలట్లుగా నియమితులైన మోహనా సింగ్, భావనా కాంత్, అవనీ చతుర్వేది స్ఫూర్తితో పైలట్‌గా శిక్షణ తీసుకున్నారు. 2017లో రెండో దశ యుద్ధ విమాన పైలట్లలో ఒకరిగా ఎంపికైన శివాంగీ.. మిగ్-21 బైసన్ యుద్ధ విమానాలు నడపడంలో ప్రావీణ్యం సాధించారు. మిగ్ ఫైటర్ జెట్లు నడిపిన అనుభవంతోనే 2020లో దేశంలోనే అత్యాధునిక రఫేల్ యుద్ధ విమానాన్ని నడిపే అవకాశం దక్కించుకున్నారు. అప్పటి నుంచి అంబాలా ఎయిర్‌బేస్‌లోని 'గోల్డెన్ యారోస్' స్క్వాడ్రన్ బృందంలో భాగంగా విధులు నిర్వర్తిస్తున్నారు. 2022లో జరిగిన గణతంత్ర వేడుకల్లో 'భవిష్యత్తు కోసం భారత వైమానిక దళం రూపాంతరం చెందుతోంది' అనే థీమ్‌తో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ శకటాన్ని ప్రదర్శించింది. ఈ శకటంలో రఫేల్ ÷టైర్ జెట్ యుద్ధ విమానం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ శకటంపై శివాంగి సింగ్ సెల్యూట్ చేస్తూ కనిపించారు. గణతంత్ర వేడుకల పరేడ్‌లో పాల్గొన్న రెండో పైలట్‌గా ఘనత సాధించారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా 'రఫేల్ రాణి' అంటూ చేసిన పోస్ట్ ఆకట్టుకుంది.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ

(మొదటి పేజీ తరువాయి)

వర్గానికి చెందిన అజాహరుద్దీన్‌కు మాత్రమే ప్రస్తుతం మంత్రి పదవి ఇవ్వాలని నిర్ణయించినట్టుగా తెలుస్తోంది. రాష్ట్రంలో ఎప్పుడు కేబినెట్ ఏర్పడినా.. ముస్లిం మైనార్టీకి ఒక మంత్రి పదవి ఉండేది. కాంగ్రెస్ పార్టీ తరఫున చాలా మంది ముస్లిం మైనార్టీలు ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ ఈసారి ఎక్కడా గెలవలేదు. దీంతో ఆ వర్గానికి కేబినెట్‌లో అవకాశం కల్పించేందుకు సాధ్యపడలేదు. ముస్లిం మైనార్టీ వర్గానికి ఏదో విధంగా మంత్రివర్గంలో స్థానం కల్పించాలనే ఆలోచనతో కాంగ్రెస్ అధిష్ఠానం ఉంది. అజాహరుద్దీన్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తాజాగా జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధపడ్డారు. అయితే, ఆయనకు కాంగ్రెస్ అధిష్ఠానం ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టాలని నిర్ణయించింది. గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా అజాహరుద్దీన్, తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్‌ను కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసింది. అయితే, వీరిద్దరి నియామకానికి గవర్నర్ ఇంకా ఆమోదం తెలపలేదు. ఎమ్మెల్సీ నియామక ప్రక్రియ పూర్తికాకపోయినప్పటికీ అజాహరుద్దీన్ మంత్రిగా ప్రమాణం చేసేందుకు ఏఐసీసీ ఆమోదం తెలిపినట్టు సమాచారం. మంత్రివర్గ విస్తరణపై గత రెండ్రోజులుగా ఏఐసీసీలో విస్తృతంగా చర్చ జరిగినట్టు తెలుస్తోంది. అయితే బిసి రిజర్వేషన్లపై కసరత్తు జరుగుతున్న వేళ కేబినేట్‌లో బిసిల కోటాను పెంచాలని డిమాండ్ వచ్చింది. దీనిని కాంగ్రెస్ పట్టించుకున్నట్లు లేదు. మొదటి సారి ముఖ్యమంత్రితో పాటు 12 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణలో ముగ్గురు మంత్రులుగా ప్రమాణం చేశారు. ప్రస్తుతం మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశం ఉండటంతో కాంగ్రెష్ అధిష్ఠానం ముస్లిం మైనారిటీకి అవకాశం కల్పించింది. ఒక వేళ గవర్నర్ కోటాలో అజాహరుద్దీన్‌కు అవకాశం దక్కని పక్షంలో.. త్వరలో కొన్ని ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత 6 నెలల్లో అజాహరుద్దీన్‌ను ఎమ్మెల్సీని చేసే అవకాశముందని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. ఇంకా మిగిలి ఉన్న రెండు మంత్రి పదవులు ఏయే సామాజిక వర్గానికి ఇవ్వాలనే దానిపై కసరత్తు కొనసాగు తున్నట్టు తెలుస్తోంది. దీంతో బిసి సామాజిక వర్గాలు ఒత్తిడి పెంచే అవకాశం ఉంది. రాజగోపాల్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, బీర్ల అయిలయ్యలు ఎప్పటి నుంచో మంత్రిపదవికి డిమాండ్ చేస్తున్నారు.

# మూడు జిల్లాల్లో నేడు స్కూళ్లకు సెలవు

**హైదరాబాద్,అక్టోబర్29:** మొంథా తుఫాన్ ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా సిద్దిపేట, హన్మకొండ, ములుగు జిల్లాల్లో బుధవారం తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో నదులు, వాగులు పొంగిప్రవహిస్తున్నాయి. రహదారులపై నీరు చేరి రాకపోకలు అంతరాయం ఏర్పడింది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని అధికారులు అప్రమత్తమయ్యారు. జిల్లా కలెక్టర్లు, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అధికారులు సంయుక్తంగా సమీక్ష నిర్వహించి, వర్షపాతం తీవ్రతను దృష్టిలో ఉంచుకుని గురువారం సిద్దిపేట, హన్మకొండ, ములుగు జిల్లాల్లోని అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రైవేట్ విద్యాసంస్థలు ఈ నిర్ణయానికి లోబడుతాయి. అలాగే వాతావరణ శాఖ హెచ్చరికలను పరిగణనలోకి తీసుకుని అధికారులు ప్రజలను జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తుఫాన్ ప్రభావం కొనసాగుతున్నందున అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని విజ్ఞప్తి చేశారు. తక్కువ ఎత్తు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే సమీపంలోని సురక్షిత ప్రదేశాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. హన్మకొండ పట్టణంలోని పలు ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ములుగు జిల్లా ఏటూరు నాగారం, గోవిందరావుపేట, తాడ్వాయి, వెంకటాపురం మండలాల్లో వాగులు పొంగి రహదారులు తెగిపోయాయి. కొందరు గ్రామాలు రోడ్డు మార్గం ద్వారా సంబంధాలు కోల్పోయాయి. స్థానిక ఎన్‌డీఆర్‌ఎఫ్, ÷ర్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నారు. అధికారులు ప్రజలకు హెచ్చరికలు జారీ చేసి, పరిస్థితి అదుపులోకి వచ్చే వరకు జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు.

# అవసరమైతే తప్ప బయటకు రావద్దు

(మొదటి పేజీ తరువాయి)

అత్యావసర చర్యలకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. మొంథా తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉన్న మహబూబాబాద్, ములుగు జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో మంత్రి సీతక్క మాట్లాడారు. తుఫాను కారణంగా అధికారులు చేపట్టిన చర్యలపై మంత్రి సీతక్క తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులకి కీలక ఆదేశాలు జారీ చేశారు. చలిగాలులు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, స్వీయ నియంత్రణ పాటించాలని సూచించారు. రైతులు పంటల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మార్గనిర్దేశర చేశారు. పశువుల కాపరులు తమ పశువులని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. ప్రజలు వాగులు, చెరువులు దాటే ప్రయత్నం చేయొద్దని, నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు దూరంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. పలు చోట్ల రైళ్లు నిలిచిపోయినట్లు సమాచారం అందుతున్న క్రమంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రయాణికులకు ఆహారం, తాగునీరు వంటి అవసరాలు వెంటనే అందించాలని ఆదేశించారు. తుఫాను ప్రభావం తగ్గే వరకు ప్రజలు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను పాటించాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని మంత్రి సీతక్క సూచించారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. 31 నుంచి కేటీఆర్ రోడ్‌షోలు..!

**హైదరాబాద్,అక్టోబర్29:** జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక సందర్భంగా ఈ నెల 31 నుంచి బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారకరామారావు విస్తృత ప్రచారం చేపట్టనున్నారు. శుక్రవారం నుంచి నవంబర్ 9 వరకు పలుచోట్ల రోడ్‌షోలు చేపట్టనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన అక్టోబర్ 31న షేక్‌పేట్, నవంబర్ 1న రెహమత్ నగర్, నవంబర్ 2న యూసుఫ్‌గూడ, నవంబర్ 3న బోరబండ, నవంబర్ 4న సోమాజిగూడ, నవంబర్ 5న వెంగళరావు నగర్, నవంబర్ 6న ఎర్రగడ్డ డివిజన్లలో వరుసగా రోడ్ షోలు నిర్వహిస్తారు. నవంబర్ 8న షేక్‌పేట్, యూసుఫ్‌గూడ, రెహమత్ నగర్ డివిజన్లలో రోడ్ షో కార్యక్రమాల్లో పాల్గొంటారు. నవంబర్ 9న షేక్‌పేట్ నుంచి బోరబండ వరకు బైక్ ర్యాలీలో పాల్గొని బీఆర్‌ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గెలుపు కోసం ప్రచారం నిర్వహించనున్నారు. ఉప ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న కొద్దీ బీఆర్‌ఎస్ నేతలు ఇప్పటికే జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఓటర్ల వద్దకు వెళుతూ ఉప ఎన్నికల్లో దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ భార్య, బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతను గెలిపించాలని కోరుతున్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన పనులు చేపడుతూ కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని నేతలు ఓటర్లను అభ్యర్థిస్తున్నారు.




# బీహార్‌లో రిమోట్ కంట్రోల్ పాలన

(మొదటి పేజీ తరువాయి)

సామాజిక న్యాయానికి వ్యతిరేకమని విమర్శించారు. ప్రతిపక్షాలు పట్టుబట్టడం వల్లే మోదీ ప్రభుత్వం కుల గణనకు అంగీకరించిందన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ముజఫ్ఫర్‌పుర్‌లో నిర్వహించిన తన తొలి ప్రచార సభలో రాహుల్ ప్రసంగించారు. మహారాష్ట్ర, హరియాణాల్లో ఓట్ల చోరీ జరిగిందని, బిహార్‌లోనూ ఇది పునరావృతమవుతుందని ఆరోపించారు. బిహార్ ప్రభుత్వం రిమోట్ కంట్రోల్ ద్వారా నడుస్తోందని తేజస్వీ యాదవ్ ఆరోపించారు. ఆయన వ్యాఖ్యలతో ఏకీభవిస్తున్నాను. భాజపా కేవలం నీతీశ్ కుమార్‌ను వాడుకుంటోంది. దేశసంపద కొంతమంది సంపన్నుల చేతుల్లోకి వెళ్లిపోతోంది. బిహార్ వంటి ప్రాంతాలు పేదరికంలో కూరుకుపోవడానికి ఇదే కారణం. నోట్ల రద్దు వల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు జరిగిన నష్టంపై ప్రధాని మోదీ మౌనంగా ఉన్నారు. ఛఠ్ పూజ సందర్భంగా దిల్లీలోని యమునా నది ఘాట్ వద్ద పూజలు చేయనున్నట్లు ప్రకటించిన ఆయన.. ఆ తర్వాత అది కృత్రిమంగా నిర్మించిందని తెలుసుకుని వెనకడుగు వేశారని రాహుల్ విమర్శించారు. ఓట్ల కోసం ప్రధాని మోదీ ఎంతకైనా వెళ్తారంటూ అనుచిత వ్యాఖ్యలు చేశారు. బిహార్ లో 'ఇండియా' కూటమి అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రయోజనాలు

# సిఎం, పిఎం సీటు ఖాళీగా లేదు

(మొదటి పేజీ తరువాయి)

విపక్షాలు ప్రశ్నలు సంధిస్తున్నాయి. దాంతో తాము నీతీశ్ నాయకత్వంలో బిహార్ ఎన్నికలకు వెళ్తామని ఇటీవల మోదీ ప్రకటించారు. ఆయనే సీఎంగా కొనసాగుతారని తాజాగా అమిత్ షా స్పష్టంచేయడంతో ఎన్డీయే సీఎం అభ్యర్థి ఎవరన్న అంశంపై ఉన్న సందిగ్ధత వీడిపోయింది. ఈ క్రమంలో రాజకీయాల్లో ఏ సీటూ ఖాళీగా లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. నీతీశ్ కుమార్ బిహార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతారని, కేంద్రంలో నరేంద్రమోదీ ప్రధానిగా ఉంటారని వ్యాఖ్యానించారు. బిహార్‌లో దర్భంగాలో బుధవారం జరిగిన ర్యాలీలో అమిత్ షా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్, ఆర్జేడీపై ఆయన వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ తన కుమారుడు తేజస్వీయాదవ్‌ను ముఖ్యమంత్రిని చేయాలను కుంటున్నారని, కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ తన కుమారుడు రాహుల్ గాంధీని పీఎంను చేయాలనుకుంటున్నారని అమిత్ షా విమర్శించారు. కానీ ఆ రెండు స్థానాలు ఖాళీగా లేవంటూ మహాగఠ్‌బంధన్ పార్టీలను ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీ బిహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న ఇచ్చి.. రాష్ట్ర ప్రతిష్ఠను పెంచారని ఈ ఎన్నికల ప్రచారం సందర్భంగా అమిత్‌షా వ్యాఖ్యానించారు. అలాగే పహల్గాం దాడి గురించి ప్రస్తావించారు. ఆ ఉగ్రదాడి జరిగిన వెంటనే మోదీ ఆపరేషన్ సిందూర్‌కు ఆదేశాలు ఇచ్చారని గుర్తుచేశారు.

# తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఉచిత రేషన్

(మొదటి పేజీ తరువాయి)

మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి, ఉపాధి కోల్పోయిన మత్స్యకారులు, చేనేత కార్మికులకు నిత్యావసరాలను ఉచితంగా అందించేందుకు కూటమి ప్రభుత్వం సన్నద్ధమైందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్దేశిరచిన విధంగా అధికార యంత్రాంగం నిత్యావసరాలను సమకూర్చిందని చెప్పారు. బియ్యం 25 కేజీలు (మత్స్యకారులకు, చేనేత కార్మికులకు 50 కేజీలు), కందిపప్పు కేజీ, పామాయిల్ ఒక లీటర్, ఉల్లిపాయలు కేజీ, బంగాళాదుంపలు కేజీ, పంచదార కేజీ చొప్పున అందిస్తారన్నారు. పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశాలను అనుసరించి ఆ శాఖ అధికార యంత్రాంగం అన్ని రేషన్ షాపులకు వీటిని చేర్చిందని డిప్యూటీ సీఎం వెల్లడించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని 14,415 రేషన్ షాపుల్లో 1 లక్ష మెట్రిక్ టన్నుల బియ్యం, 3424 మెట్రిక్ టన్నుల పంచదారతో పాటు ఇతర నిత్యావసరాలను పంపిణీకి సిద్ధంగా ఉంచారన్నారు. నిత్యావసరాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారని చెప్పారు. హోమ్, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి అనిత, రెవెన్యూ శాఖ మంత్రి సత్య అనగాని సహాయ చర్యలను, ఆహారం, నిత్యావసరాల పంపిణీని సమన్వయం చేస్తున్నారని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ట్వీట్ చేశారు.

# మరో 51మంది మావోల లొంగుబాటు

**రాయ్‌పూర్,అక్టోబర్ 29 :** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో 51మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో 20మందిపై మొత్తంగా రూ.66 లక్షల రివార్డు ఉన్నట్లు పోలీసులు బుధవారం ప్రకటించారు. 51మందిలో తొమ్మిది మంది మహిళలు ఉన్నారు. లొంగిపో యిన వారిలో పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పిఎల్‌జిఎ) బెటాలియన్ నెంబర్01 మరియు నెంబర్లు 01,02 మరియు 05కు చెందిన ఐదుగురు సభ్యులు, ఏరియా కమిటీ మరియు గ్రూప్‌కు చెందిన ఏడుగురు సభ్యులు ఉన్నారు. స్థానిక సంస్థ స్క్వాడ్ (ఎల్‌ఒఎస్) గ్రూప్‌కు చెందిన ముగ్గురు సభ్యులు, ఒక మావోయిస్టు గ్రూప్ కమాండర్, మావోయిస్టుల బృందానికి చెందిన 14మంది సభ్యులు, 20మంది దిగువ స్థాయి సభ్యులు ఉన్నారని బీజాపూర్ ఎస్‌పి తెలిపారు. 2024 జనవరి నుండి, బీజాపూర్‌లో మొత్తం 650మంది మావోయిస్టులు జనజీవన స్రవంతిలో చేరారని, ఎన్‌కౌంటర్లలో 196మంది మరణించారని అన్నారు. 986మంది మావోయిస్టులను అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు.

# మొంథా ప్రభావంతో తెలంగాణలో వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రజల నుంచి వచ్చే వినతులు, ఫిర్యాదులపై జీహెచ్‌ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది వెంటనే స్పందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని.. నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలన్నారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించా లన్నారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షించాల న్నారు. వర్షం నీరు నిల్వ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని పేర్కొన్నారు. వైద్యారోగ్య శాఖ తగినన్ని మందులు అందుబాటులో ఉంచుకోవాలని... అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

# 8వ వేతన సవరణ సంఘంతో గొప్ప నిర్ణయం

**హైదరాబాద్,అక్టోబర్29:** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణ దిశగా కేంద్ర కేబినెట్ తీసుకున్న కీలక నిర్ణయంపై కేంద్రమంత్రి జీ. కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. 8వ వేతన సవరణ సంఘం విధివిధానాలను ఆమోదించినందుకు కేంద్ర కేబినెట్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన స్పందించారు. కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్' అనే ప్రధానమంత్రి నరేంద్రమోదీ నినాదం ఆధారంగా దేశంలోని ప్రతివర్గం సమగ్రాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కృషికి సరైన గుర్తింపు ఇవ్వడమే కాకుండా, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఈ నిర్ణయం కీలక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. వేతన సవరణతో ఉద్యోగుల్లో ఉత్సాహం పెరగడంతో పాటు, కేంద్ర సంస్థల్లో ఉత్పాదకత పెరిగి ప్రజా సేవల నాణ్యత మరింత మెరుగవుతుందన్నారు. ఉద్యోగుల ఆర్థిక స్థితి మెరుగుపడటం ద్వారా దేశీయ వినియోగం పెరిగి, ఆర్థిక వృద్ధికి కూడా ఊతమిస్తుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో ప్రభుత్వం ప్రజల సంక్షేమం, ఉద్యోగుల ప్రయోజనాల కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. ఆయన పేర్కొం టూ మోదీ నాయకత్వం వహించిన తర్వాత 2016లో 7వ వేతన సవరణ కమిషన్ ద్వారా ఉద్యోగు లకు అనుకూలమైన సంస్కరణలు తీసుకువచ్చారు.

## ఫీజు బకాయిలను వెంటనే చెల్లించండి: కృష్ణయ్య

**/హైదరాబాద్,అక్టోబర్29:** స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం త్వరలో బీసీ రథయాత్ర చేపట్టనున్నట్లు తెలంగాణ బీసీ సంఘాల జేఏసీ చైర్మన్, ఎంపీ ఆర్.కృష్ణయ్య తెలిపారు. బీసీ రిజర్వేషన్ల అమలును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పూర్తి చేయకపోతే నవంబరు రెండవ వారంలో రథయాత్ర ప్రారంభించి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామన్నారు. పెండింగ్‌లో ఉన్న ఇంజనీరింగ్, పీజీ, డిగ్రీ కాలేజీ విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలని ఎంపీ ఆర్. కృష్ణయ్య మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు.

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# కుడకుడ రోడ్డుకి మోక్షం ఎప్పుడు?

**తక్షణమే రోడ్లపై ఉన్న గుంటలను పూడ్చాలి.**
**సూర్యాపేట నుండి దంతాలపల్లి రోడ్డును నాలుగు లైన్లుగా మార్చాలి**
**- కొత్తపల్లి రేణుక సీపీఐ(ఎం.ఎల్)**
**మాస్ లైన్ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి**



**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట :** నిత్యం రద్దీగా ఉండే కుడకుడ రోడ్డును నిర్లక్ష్యం చేస్తున్న అధికారులు యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేసి నాలుగు లైన్లుగా మార్చాలని డిమాండ్ చేస్తూ వర్షంలో సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రం కుడ కుడ రోడ్డులోని క్రికెట్ అకాడమీ ముందు గుంటలు పడ్డ రోడ్డు దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి ఈ రోడ్డుపై పడిన గుంతలను తాత్కాలికంగా నాణ్యత లోపంతో మరమ్మత్తులు చేసి దులుపుకు పోతున్న అధికారులు దీనికి శాశ్వత పరిష్కారం చూపలేకపోతున్నారని అన్నారు. గతంలో అనేక సార్లు మా పార్టీ ఆధ్వర్యంలో ఈ రోడ్డుపై ధర్నా నిర్వహించగా తాత్కాలిక మరమ్మతులు చేశారు కానీ గుంతలు పూడ్చిన రెండు రోజులకే మళ్లీ గుంతలు పడి వాహనదారులు ప్రయాణికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ రోడ్డుపైన రోజుకు సుమారు లక్ష వాహనాలు తిరుగుతాయని, ఇంత రద్దీగా ఉన్న రోడ్డుని నిర్లక్ష్యం చేస్తూ, జనాలను ఇబ్బందులకు గురి చేయడం తగదని అన్నారు. ఈ రోడ్డు గుంటలు పడి ఇరుకుగా ఉండటం వల్ల టూ వీలర్స్ ప్రమాదాలకు గురై చనిపోతున్న, అనేకమంది దెబ్బలు తగిలి హాస్పిటల్ లో పాలవుతున్నా ప్రభుత్వానికి చలనం లేదు అన్నారు. తక్షణమే కలెక్టర్ గారు స్పందించి నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డులో ఉన్న గుంతలను పూడ్చి మరమత్తులు చేపట్టాలన్నారు. అదే విధంగా సూర్యాపేట కొత్త బస్టాండ్ నుండి దంతాలపల్లి వరకు ఉన్న రోడ్డు నాలుగు లైన్ల రోడ్డుగా నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల మా పార్టీ ఆధ్వర్యంలో పోరాటం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, పార్టీ పట్టణ కమిటీ సభ్యుడు ఐతరాజు వెంకన్న, పిఓడబ్ల్యూ జిల్లా కమిటీ సభ్యులు ఐత రాజు పద్మ, గౌరమ్మ, విన్ను, ఖాదర్ పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలి



**రామగిరి :** డ్రగ్స్ నిర్మూలనలో విద్యార్థులు యువత బాధ్యతాయుతంగా పనిచేసి డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సూచించారు. తెలంగాణ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో 'ఎంజాయ్ పేరుతో గంజాయి వద్దు' బస్సు కళాజాత బుధవారం నల్గొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీకి చేరుకుంది. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల సమావేశ మందిరంలో నిర్వహించిన డ్రగ్స్ నిర్మూలన అవగాహన సదస్సులో ఎమ్మెల్సీ మాట్లాడారు. బాధ్యతాయుతమైన పౌరులుగా విద్యార్థులు డ్రగ్స్‌ను పారద్రోలడంలో క్రియాశీలకంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. అనేక ప్రజా పోరాటాల్లో విద్యార్థుల పాత్ర, వారి త్యాగాలు మరువలేనివని, చురుకుదనం చలనశీలత కలిగిన యువశక్తి, దేశ ప్రగతికి, సామాజిక మార్పునకు ఉపయోగపడాలన్నారు. ఎంజీయూ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగుతూ సామాజిక రుగ్మతలను రూపుమాపుటలో క్రియాశీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. తమలోని నైపుణ్యాలను గుర్తించి సాధనతో ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని సూచించారు. అనంతరం ప్రజా నాట్యమండలి సభ్యులు పల్లె నరసింహ బృందం ఆధ్వర్యంలో గంజాయి మహమ్మారిపై లఘు నాటికను ప్రదర్శించారు. కళాబృందం అనేక సామాజిక సమస్యలను స్పృశిస్తూ పాడిన పాటలు, నృత్యాలు విద్యార్థులను అధ్యాపకులను ఆకర్షించాయి. కార్యక్రమంలో తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్, విద్యార్థి నాయకులు, రెహమాన్, మురళి, జిల్లా యాదయ్య, ఎంజీయూ సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ మారం వెంకటరమణారెడ్డి, విద్యార్థులు, బోధనా బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# మొంథా తుఫాను అధికారులు అప్రమత్తంగా ఉండాలి



**హైదరాబాద్, అక్టోబరు 29 :** మొంథా తుఫాను నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) దిశానిర్దేశం చేశారు. తుఫాను పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అత్యావసర చర్యలకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. మొంథా తుఫానుపై ఆధికారులతో టెలికాన్ఫరేన్స్ ద్వారా మంత్రి సీతక్క సమీక్షా సమావేశం నిర్వహించారు. మొంథా తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉన్న మహబూబాబాద్, ములుగు జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో మంత్రి సీతక్క మాట్లాడారు. తుఫాను కారణంగా అధికారులు చేపట్టిన చర్యలపై మంత్రి సీతక్క తెలుసుకున్నారు. ఈ సందరరేగా అధికారులకి కీలక ఆదేశాలు జారీ చేశారు. చలిగాలులు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, స్వీయ నియంత్రణ పాటించాలని సూచించారు. రైతులు పంటల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మార్గనిర్దేశం చేశారు. పశువుల కాపరులు తమ పశువులని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు మంత్రి సీతక్క. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. ప్రజలు వాగులు, చెరువులు దాటే ప్రయత్నం చేయొద్దని, నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు దూరంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. పలు చోట్ల రైళ్లు నిలిచిపోయినట్లు సమాచారం అందుతున్న క్రమంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రయాణికులకు ఆహారం, తాగునీరు వంటి అవసరాలు వెంటనే అందించాలని ఆదేశించారు. తుఫాను ప్రభావం తగ్గే వరకు ప్రజ లు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను పాటించాలని, అత్యవసరమైతే తప్పా నుంచి బయటకు రావొద్దని మంత్రి సీతక్క సూచించారు.

# నిలిచిన పత్తి కొనుగోళ్లు రహదారిపై రైతుల నిరసన, భారీగా ట్రాఫిక్ జామ్




**ఊట్కూర్, అక్టోబర్ 29 :** నారాయణపేట జిల్లా ఊట్కూరు మండల పరిధిలోని విజయ కాటన్ ఇండస్ట్రీలో బుధవారం పత్తి కొనుగోళ్లనుఅధికారులు నిలిపివేశారు. సీసీఐ చేపట్టిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని అధికారులు మూసివేయడంతో ఆగ్రహించిన పత్తి రైతులు ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. పత్తి రైతుల నిరసనతో దాదాపు మూడు గంటల పాటు రోడ్డుకు ఇరువైపుల వాహనాలు నిలిచిపోయాయి. సీసీఐ తీరుపై తీవ్ర ఆగ్రహంరైతుల ధర్నాతో నారాయణపేట మక్తల్ వైపు వెళ్లాల్సిన ఆర్టీసీ బస్సులతో పాటు ప్రైవేటు వాహనాలు బారులు తీరి నిలవడంతో వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. కాగా, మంగళవారం రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న ముసురు వర్షాల కారణంతో సీసీఐ ద్వారా పత్తి కొనుగోళ్లను నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించగా రైతులు దీనిని తీవ్రంగా వ్యతిరేకించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ముందస్తు టైం స్లాట్ నమోదు చేసుకున్నామని, తమకు ఏమాత్రం సమాచారం ఇవ్వకుండా ఈరోజు పత్తి కొనుగోళ్లను నిలిపివేస్తే వాహనాలు, కూలీల ఖర్చును ఎవరు భరించాలని రైతులు సీసీఐ అధికారులను నిలదీశారు. తక్షణమే కొనుగోలు చేయాలిప్రకృతి ప్రకోపంతో పత్తి పంటలు దిగుబడి తగ్గి తీవ్ర నష్టాల్లో ఉన్నామని.. పండిన కొద్దిపాటి పంటను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం, అధికారులు నిబంధనల పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే దిగివచ్చి పత్తి కొనుగోలను ప్రారంభించాలని రైతులు భీష్మించారు. విషయం తెలుసుకున్న మక్తల్ సీఐ రామ్ లాల్, ఊట్కూర్ ఎస్సై రమేష్ బలగాలతో ఇండస్ట్రీ వద్దకు చేరుకొని ముందస్తు చర్యలు చేపట్టారు. ఇదే సమయంలో ఊట్కూరు తహసీల్దార్ చింత రవి, నారాయణపేట మార్కెట్ చైర్మన్ సదాశివ రెడ్డి రైతుల ధర్నా వద్దకు చేరుకొని సీసీఐ అధికారులతో చర్చలు జరిపారు.

# తెలంగాణ కేబినెట్ విస్తరణ అజారుద్దీన్‌కు మంత్రి పదవి



**హైదరాబాద్, అక్టోబరు 29 :** తెలంగాణలో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక రాజకీయంగా అన్ని పార్టీల మధ్య తీవ్ర కాక రేపుతోంది. అయితే ఈ బైపోల్స్‌లో సిట్టింగ్ సీటు అయిన బీఆర్ఎస్‌కు, అధికార కాంగ్రెస్ పార్టీకి హెూరాహెూరీ పోరు జరగనుందనే వార్తలు వస్తున్నాయి. ఆ రెండు పార్టీలకు బీజేపీ.. పోటీ ఇచ్చే పరిస్థితి లేదనే వాదనలు వస్తున్నాయి. ఇక జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్ తేదీ దగ్గరపడుతున్న వేళ.. తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మంత్రివర్గాన్ని విస్తరించాలని భావిస్తున్నట్లు తెలుస్తోం ది. (శుక్రవారం) తెలంగాణ కేబినెట్ విస్తరించాలని.. ముఖ్యమ ంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లు సమాచారం. అయితే టీమిండి యా మాజీ కెప్టెన్, కాంగ్రెస్ నాయకుడు మహ్మద్ అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇవ్వనున్నారనే వార్త ఇప్పుడు తెలంగాణలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. జూబ్లీహిల్స్ బైపోల్స్ టికెట్ ఆశించిన అజారుద్దీన్‌కు.. హైకమాండ్ మొండిచేయి చూపించింది. ఈ నేపథ్యంలోనే ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి.. మంత్రి పదవి కట్టబెట్టాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం చూస్తున్నట్లు తెలుస్తోంది. ఇక శుక్రవారం రోజున అజారుద్దీన్ తెలంగాణ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు హస్తం పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. ఇక నిన్ననే అజారుద్దీన్ కుమారుడు అసదుద్దీన్.. సీఎం రేవంత్ రెడ్డితో సమావేశం అయ్యారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసేందుకు అజారుద్దీన్ సిద్ధంగా ఉండాలని.. అసదుద్దీన్‌కు సీఎం రేవంత్ చెప్పినట్లు సమాచారం. అయితే ఇప్పటివరకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ కేబినెట్‌లో ముస్లిం మంత్రి లేకపోవడం తీవ్ర విమర్శలకు కారణం అవుతుండగా.. ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఇక నవంబర్ 11వ తేదీన జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు పోలింగ్ జరగనుండగా.. ఇలాంటి కీలక తరుణంలో అజారుద్దీన్‌కు మంత్రి పదవి కట్టబెట్టనున్నారనే వార్తలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ముస్లిం ఓటర్లు కీలకం కానున్న నేపథ్యంలో అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇవ్వనున్నారనే వార్త ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మరోవైపు వచ్చే నెల 11వ తేదీన పోలింగ్ జరగనుండగా.. 14వ తేదీన ఫలితాలు వెల్లడి కానున్నాయి. సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో జరుగుతున్న ఈ ఉపఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ తరఫున ఆయన సతీమణి మాగంటి సునీత బరిలో నిలవగా.. అధికార కాంగ్రెస్ పార్టీ తరఫున నవీన్ యాదవ్ పోటీ చేస్తున్నారు.

# చిట్టీల పేరుతో రూ.12 కోట్ల ఘరానా మోసం



**హైదరాబాద్:** సైబరాబాద్‌లో చిట్టీల పేరుతో ఓ దంపతులు ఘరానా మోసానికి పాల్పడ్డారు. సాఫ్ట్‌వేర్ ఎంప్లాయిస్, గృహిణులు ఇతర వ్యక్తుల నుంచి సుమారు రూ.12 కోట్ల వరకు దంపతులు మహమ్మద్ అలీ, రేష్మా వసూలు చేసినట్లు దంపతులు 2016 నుంచి నగరంలో చిట్టీలను నడుపుతున్నట్లు బాధితులు తెలిపారు. కొద్ది రోజుల క్రితం చిట్టిలను ఆపేస్తున్నట్టు తెలిపారని పేర్కొన్నారు. చిట్టీలను ఆపడంతో.. తమ డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు చెప్పారు. తమ ఇల్లు అమ్మి డబ్బు ఇస్తామని అలీ, రేష్మా చెప్పారని బాధితులు వివరించారు. అనంతరం కొన్ని రోజుల తరువాత అలీ, రేష్మా చెప్పపెట్టకుండా ఇంటికి తాళం వేసి పారిపోయినట్లు బాధితులు పేర్కొన్నారు. ఫోన్‌లు కూడా స్విచ్ ఆఫ్ రావడంతో పోలీస్‌లను ఆశ్రయించినట్లు తెలిపారు. మహమ్మద్ అలీ, రేష్మాపై సైబరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. అలీ, రేష్మా వద్ద సుమారు 50 మందికి పైగా చిట్టిలు వేసినట్లు సమాచారం. ప్రస్తుత కాలంలో డబ్బులు సేవ్ చేయడానికి మధ్యతరగతి వారు ఎక్కువగా చిట్టీలు వేస్తుంటారు. వారు సంపాదించిన దానిలో ప్రతి నెలా కొంత దాచుకుని చిట్టీల రూపంలో పొదుపు చేస్తారు. ఈ చిట్టీల ద్వారా వచ్చిన డబ్బును కుటుంబ అవసరాలకు ఉపయోగిస్తుంటారు. అయితే ఇదే అదునుగా భావించిన కొంతమంది దుండగులు.. అధిక వడ్డీ రేట్లు ఇస్తామని ప్రజలకు ఆశ చూపి డబ్బులు మోసం చేస్తున్నారు.

# తేమ 20% ఉన్నా పత్తి కొనుగోలు చేయాలి



**హైదరాబాద్, అక్టోబరు 29 :** తెలంగాణలో కురుస్తున్న వర్షాలు, భిన్నమైన వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో పత్తిలో తేమ శాతం పెరిగి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను అభ్యర్థిం చారు. సోమవారం కేంద్రమంత్రి అన్ని రాష్ట్రాల వ్యవసాయ మంత్రులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో తుమ్మల నాగేశ్వరరావు ఈ విషయాన్ని ప్రస్తావించారు. ప్రస్తుతం భారత పత్తి సంస్థ (సీసీఐ) కేవలం 8-10 శాతం తేమ ఉన్న పత్తిని మాత్రమే కొనుగోలు చేస్తోందని రాష్ట్రంలో వర్షాలు, చలి కారణం గా పత్తిలో తేమ శాతం 10-12 శాతం వరకు ఉంటోందని మంత్రి వివరించారు. ఈ నేపథ్యంలో రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సీసీఐ కొనుగోలు నిబంధనలను సడలించి.. 20 శాతం వరకు తేమ ఉన్న పత్తిని కొనుగోలు చేసేలా ఆదేశిం చాలని కేంద్రమంత్రిని కోరారు. దీంతో పాటు, ధరల మద్దతు పథకం (పీఎస్ఎస్) కింద పెసర, మినుములు, సోయాబీన్‌ల కొనుగోలుకు పంపిన ప్రతిపాదనలను వెంటనే ఆమోదించాలని, అలాగే జొన్న, మొక్కజొన్నలను సైతం కొనుగోలు చేసేందుకు ఆదేశాలివ్వాలని తుమ్మల నాగేశ్వరరావు కేంద్రాన్ని కోరారు. ఆదిలాబాద్‌లో దక్కని మద్దతు ధరమరోవైపు.. ఆదిలాబాద్ మార్కెట్‌యార్డులో సోమవారం నిర్వహించిన పత్తి వేలంపాట రైతులకు తీవ్ర నిరాశను మిగిల్చింది. క్వింటాలుకు రూ.8,110 గా ఉన్న మద్దతు ధర రైతులకు అందని ద్రాక్షలా మారింది. పత్తిలో 8-12 శాతం తేమ ఉంటేనే కొనుగోలు చేస్తామని సీసీఐ స్పష్టం చేయగా.. అంతర్జాతీయంగా డిమాండ్ లేదని ప్రైవేటు వ్యాపారులు మద్దతు ధరకు కొనలేమని చేతులెత్తేశారు. దీంతో వేలం ఏకపక్షంగా సాగింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున కొనుగోళ్ల పరిశీలకులుగా వచ్చిన విత్తనాభివృద్ధి సంస్థ ఎండీ కేశవులు, మార్కెటింగ్ శాఖ జేడీ శ్రీనివాస్ సమక్షంలోనే ఈ పరిస్థితి నెలకొంది. వ్యాపారులు ఏకతాటిపైకి వచ్చి 8 శాతం తేమకు రూ.6,500 ధరతో వేలం ప్రారంభించి, చివరకు రూ.6,950 కంటే ఎక్కువగా చెల్లించలేమని తేల్చి చెప్పారు. సీసీఐ యంత్రాంగం కేవలం 12 శాతం తేమ ఉన్న ఆరు వాహనాల్లోని పత్తిని మాత్రమే కొనుగోలు చేసి, 16 శాతానికి పైగా తేమ ఉన్న పత్తిని కొనడానికి నిరాకరించడంతో మార్కెట్‌లో ప్రతిష్టంభన ఏర్పడింది. ప్రత్యేకాధికారి కేశవులు, జేడీ శ్రీనివాస్, జాయింట్ కలెక్టర్ శ్యామలాదేవిలు సీసీఐ, వ్యాపార వర్గాలతో సంప్రదింపులు ఆగ్రహించిన రైతులు కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యేలు రావాలని డిమాండ్ చేస్తూ యార్డులోనే బైఠాయించారు. మధ్యాహ్నం మార్కెట్‌కు చేరుకున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి హైదరాబాద్, ఢిల్లీలోని సీసీఐ అధికారులతో మాట్లాడినా సమస్య పరిష్కారం కాలేదు. చివరికి, కలెక్టర్ రాజర్షి షాతో సమావేశమైన తర్వాత, యార్డుకు వచ్చిన అన్ని వాహనాల్లోని పత్తిని తేమతో నిమిత్తం లేకుండా గంపగుత్తగా క్వింటాలుకు రూ.6,590 చెల్లించేందుకు నిర్ణయించడంతో సమస్య తాత్కాలికంగా సద్దుమణిగింది. అయితే.. మంగళవారం నుంచి మళ్లీ నిబంధనల ప్రకారమే కొనుగోళ్లు జరుగుతాయని అధికారులు నిర్ణయించారు.

# ఏపీ, తెలంగాణకు ఫ్లాష్ ఫ్లడ్ ముప్పు




**హైదరాబాద్, అక్టోబర్ 29:** తెలుగు రాష్ట్రాలకు మరో ముప్పు పొంచి ఉంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ఫ్లాష్ ఫ్లడ్ వచ్చే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఏపీ, తెలంగాణతో పాటు మహారాష్ట్ర, విదరా్భ ప్రాంతాలకు రాబోయే కొన్ని గంటల్లో తక్షణ వరద ముప్పు పొంచి ఉందని ఐఎండీ ప్రకటించింది. రాబోయే ఆరు గంటల్లో ఏపీలో, 24 గంటల్లో తెలంగాణ, విదరా్భ, మరాఠవాడాలో తీవ్ర వర్షపాతం వల్ల వరద వచ్చే ఛాన్స్ ఉందనిపేర్కొంది. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచే అవకాశం ఉందని, వరద ప్రభావంతో రహదారులపై నీరు వచ్చి చేరవచ్చని వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తీర ప్రాంతమైన యానంతో పాటు గుంటూరు, ప్రకాశం జిల్లాలకు ఈ ముప్పు పొంచి ఉంది. తెలంగాణ రాష్ట్రం: ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కామారెడ్డి, కరీంనగర్, సిద్దిపేట, వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, జనగాం, యాదాద్రి భువనగిరి, మహబూబాబాద్, మెదక్, మేడ్చల్%--%మల్కాజ్గిరి, పెద్దపల్లి జిల్లా. మరాఠవాడా సమీప ప్రాంతాలు: నాందేడ్, హింగోలి, పర్భణీ. విదరా్భప్రాంతం (మహారాష్ట్ర): బుల్దానా, అకొలా, అమరావతి, వార్ధా, యవత్మాల్, నాగ్పూర్ జిల్లాలకు ఫ్లాష్ ఫ్లడ్ హెచ్చికలు జారీ అయ్యాయిప్రజలకు సూచనలువరద ప్రభావిత ప్రాంతాలకు వెళ్లొదని.. వాగులు, కాల్వలు, చెరువుల దగ్గర తిరగవద్దని ఐఎండీ హెచ్చరించింది. ప్రయాణం ముందు వాతావరణ సమాచారం తెలుసుకోవాలని సూచించింది. రైతులు పంటలు, పశువులను సురక్షిత ప్రదేశాలకు తరలించాలని.. స్థానిక అధికారులు అత్యవసర సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని వాతావరణ శాఖ సూచించి ది. ఎమర్జెన్సీలో. అత్యవసర పరిస్థితుల్లో ఆయా జిల్లాల డిజాస్టర్ కంట్రోల్ రూమ్, స్థానిక సహాయ కేంద్రానికి సమాచారం ఇవ్వాలని సూచనలు చేసింది. ఐఎండీ, రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ జారీ అయ్యే తాజా సమాచారం తప్పకుండా పాటించాలని భారత వాతవారణ శాఖ పేర్కొంది.

# మొంథా ఎఫెక్ట్ విస్తారంగా వర్షాలు

**వరంగల్ జిల్లా:** తీవ్ర తుపాను మొంథా ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో కుండపోత వర్షాలు పడుతున్నాయి. జనగామ, మహబూబాబాద్, హన్మకొండ, వరంగల్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు నమోదయ్యాయి. అత్యధికంగా వరంగల్ జిల్లా కల్లెడలో అత్యధికంగా 34 సెంటీమీటర్ల వర్షంపాతం నమోదైంది. ఆ తర్వాత వరంగల్ జిల్లా కాపులకనపర్తిలో 25.23, రెడ్లవాడలో 24.63, ఉరుసులో 233.7, సంగెంలో 23.48 సెంటీమీటర్ల వర్షం పడింది. జనగామ జిల్లా గూడురులో 23.58, వర్ధన్నపేట (వరంగల్)లో 22.8, హనుమకొండ జిల్లా భీమదేవరపల్లిలో 21.8, మహబూబాబాద్ జిల్లా ఇనగుర్తిలో 19.23, కరీంనగర్ జిల్లా బోర్నపల్లిలో 17.58, సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో 16.45, యాదాద్రి జిల్లా ఆత్మకూరులో 16.23 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైందని వాతావరణశాఖ తెలిపింది. భారీ వర్షాల నేపథ్యంలో హన్మకొండ కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. 79819 75495 నంబర్‌లో సంప్రదించాలని.. అత్యవసరమైతేనే ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రావాలని అధికారులు సూచించారు. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్‌లోనూ భారీ వర్షం కురిసింది. 15.2 సెంటీమీటర్లకుపైగా వర్షపాతం నమోదైంది. దాంతో రైల్వేస్టేషన్‌లోకి వరద నీరు చేరింది. పట్టాలపైకి భారీగా వరద చేరడంతో రైళ్లరాకపోకలకు అంతరాయం కలిగింది. దాదాపు రెండు అడుగుల మేర నీరు నిలిచిపోయింది. రైల్వేట్రాక్‌పై నీరు నిలిచిపోవడంతో గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌ను నిలిపివేశారు. ప్రయాణికులను గమ్యస్థానాలకు బస్సుల్లో పంపుతున్నారు. మరో వైపు మహబూబాబాద్‌లో కృష్ణా ఎక్స్‌ప్రెస్ ఐదుగంటల పాటు నిలిచిపోయింది. ట్రాక్‌పై నీరు తగ్గకపోవడం వరంగల్‌కు తిప్పిపంపి.. పానియాలను పోలీసులు, స్వచ్ఛంద సంస్థలు అందించాయి. మానవతా సహాయం అందించిన పోలీసులను డీజీపీ అభినందించారు. ఇదిలా ఉండగా.. డోర్నకల్ రైల్వేస్టేషన్‌ను కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు.

TO-DAY TELANGANA
Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

## భద్రాచలం సమీపంలో మొంథా ఆరు గంటల్లో వాయుగుండంగా మారే అవకాశం




**భద్రాచలం :** మొంథా తుపాన్ క్రమంగా బలహీనపడుతోంది. ఇప్పటికే తీవ్ర వాయుగుండంగా బలహీనపడ్డ మొంథా.. ఉత్తర వాయువ్య దిశగా కదులుతోంది. భద్రాచలం పట్టణానికి సమీపంలో ఉన్న ఈ తీవ్ర వాయుగుండం రాబోయే ఆరు గంటల్లో వాయుగుండంగా బలహీనపడే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది.మొంథా తుపాన్ తీవ్ర వాయుగుండంగా మారి ఉత్తర వాయవ్య దిశగా కదులుతోందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. గడిచిన ఆరు గంటల్లో 15కి.మీ. వేగంతో ఉత్తర వాయువ్య దిశగా కదిలిందని పేర్కొంది. ఇవాళ ఉదయం 8.30 గంటల సమయానికి తెలంగాణ ప్రాంతంలో 17.3 ఉత్తర అక్షాంక్షం, 81.2 తూర్పు రేఖాంశంలో భద్రాచలానికి 50 కి.మీ. దూరంలో, ఖమ్మం పట్టణానికి తూర్పున 110 కి.మీ. దూరంలో ఇది కేంద్రీకృతమైందని చెప్పింది. నైరుతి దిశలో ఒడిశాలోని మల్కాన్‌గిరికి 130 కి.మీ. దూరంలో, ఛత్తీస్‌గఢ్‌లోని జగదల్‌పూర్‌కు 220 కి.మీ. దూరంలో కేంద్రీకృతమైందని తెలిపింది. ఇది ఏపీ, దానికి ఆనుకుని ఉన్న తెలంగాణ, దక్షిణ చత్తీస్‌గఢ్ మీదుగా ఉత్తర వాయువ్య దిశగా కదులుతోందని చెప్పిందది. రాబోయే ఆరు గంటల్లో వాయుగుండంగా మారే అవకాశం ఉందని తెలిపింది. దీని ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయని అంచనా వేసింది.శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖ, అల్లూరి, అనకాపల్లి, ఏలూరు, పశ్చిమ గోదావరి, గుంటూరు, బాపట్ల, కర్నూలు, కడప, నెల్లూరు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. కోస్తా జిల్లాలో గంటకు 60 నుంచి 80 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వెల్లడించింది. తీరం వెంబడి గంటకు 45 నుంచి 65 కి.మీ. వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది. రాష్ట్రంలోని అన్ని పోర్టులకు మూడో నంబర్ ప్రమాద హెచ్చరికను జారీ చేసింది. పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. రేపు ఉత్తరాంధ్రలోని అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని తెలిపింది.

## భారీ వర్షానికి శ్రీశైలం ఘాట్ రోడ్డులో విరిగిపడిన కొండచరియలు



**శ్రీశైలం :** మొంథా తుఫానుప్రభావంతో ఏపీ వ్యాప్తంగా భారీ వర్షాలు ) కురుస్తున్నాయి. కుండపోత వర్షాలకు నదులు, వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. పలుచోట్ల కొండచరియలు విరిగిపడుతున్నాయి. తాజాగా భారీ వర్షాలకు శ్రీశైలం ఘాట్‌రోడ్డులో భారీ కొండచరియలు విరిగిపడ్డాయి.తుఫాను ప్రభావంతో శ్రీశైలం లో ఎడతెరిపిలేని వర్షం కురుస్తోంది. ఈ వర్షానికి డ్యామ్ ఘాట్ రోడ్డుపై భారీ కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో హైదరాబాద్-శ్రీశైలం మార్గంలో బస్సుల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ట్రాఫిక్ భారీగా నిలిచిపోయింది. అప్రమత్తమైన పోలీసులు జేసీబీ సాయంతో రోడ్డుపై పడిన బండరాళ్లను తొలగిస్తున్నారు. మరోవైపు లింగాలగట్టు చెక్ పోస్ట్ వద్ద వాగు ఉప్పొంగి ప్రవహిస్తోంది.

## మొంథా తుపాన్ ఎఫెక్ట్ 127 రైళ్లు రద్దు




**అమరావతి, అక్టోబరు 29:** మొంథా తుపాను, భారీ వర్షాల నేపథ్యంలో భారీగా రైళ్లు రద్దయ్యాయి. 127 రైళ్లను రద్దు చేసినట్లు గా దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. మరో 14 రైళ్లను దారి మళ్లించినట్లు పేర్కొంది. ఫలక్‌నుమా, ఈస్ట్ కోస్ట్, గోదావరి, విశాఖ, నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేసినట్లు వెల్లడించింది.భారీ వర్షాల కారణంగా పలు రైల్వే స్టేషన్లలో రైళ్లు నిలిచిపోయాయి. తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లా గుండ్రాతిమడుగులో కోణార్క్ ఎక్స్‌ప్రెస్, డోర్నకల్‌లో గోల్కొండ ఎక్స్‌ప్రెస్ నిలిచిపోయాయి. ఏపీలోకి కృష్ణా జిల్లా కొండపల్లిలో సాయినగర్ షిర్డీ ఎక్స్‌ప్రెస్ నిలిచిపోయింది. ఇక మరో 12 గూడ్స్ రైళ్లు ఏపీలో పలు రైల్వే స్టేషన్లలో ఆగిపోయాయి. భారీ వర్షాల నేపథ్యంలో ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని రైల్వే శాఖ సూచించింది. రద్దయిన రైళ్ల వివరాలను ప్రయాణికుల మొబైల్‌కు పంపించినట్లు రైల్వే శాఖ అధికారులు తెలిపారు. రద్దయిన రైళ్లలో టికెట్ బుక్ చేసుకున్న ప్రయాణికులకు పూర్తి స్థాయి రిఫండ్ చేయనున్నట్లు వెల్లడించారు. తమ ప్రయాణానికి ముందే తమ ప్రయాణించాల్సిన రైలు స్టేటస్‌ను తెలుసుకోవాలన్నారు.

## మొంథా తుపాన్ బాధితులకు ఆర్థిక సాయం

**అమరావతి, అక్టోబరు 29 :** మొంథా తుపాన్ బాధితులకు ఏపీ ప్రభుత్వం అండగా నిలబడింది. వారికి ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించింది. పునరావాస కేంద్రాలకు వచ్చిన బాధితులకు ఒక్కొక్కరికి రూ.1000 చొప్పున అందజేయాలని ఆదేశాలు జారీ చేసింది.కుటుంబంలో ముగ్గురి కంటే ఎక్కువ ఉన్నప్పటికీ.. ఒక కుటుంబానికి గరిష్ఠంగా రూ.3వేలు నగదు అందజేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. పునరావాస కేంద్రం నుంచి ఇంటికి వెళ్లేముందు ఈ డబ్బును అందజేయనున్నారు. ఈ మేరకు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ సీఎస్ సాయిప్రసాద్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.మరోవైపు తుపాన్ ప్రభావిత ప్రాంతాలను ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పరిశీలించారు. హెలికాప్టర్‌లో ఏరియల్ వ్యూ ద్వారా ఆయా ప్రాంతాలను ఆయన పరిశీలించారు. బాపట్ల, పల్నాడు, కృష్ణా, ఏలూరు, కోనసీమ జిల్లాల్లోని ముంపు ప్రాంతాలను ఆయన పరిశీలిస్తున్నారు.మొంథా తుపాన్ ప్రభావంపై తన కార్యాలయ అధికారుల ద్వారా క్షేత్ర స్థాయిలో పవన్ కల్యాణ్ సమాచారం తెలుసుకుంటున్నారు. అంబేద్కర్ కోనసీమ, కృష్ణా, బాపట్ల, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, తిరుపతి జిల్లాల కలెక్టర్ల నుంచి పేషీ అధికారులు క్షేత్ర స్థాయి సమాచారం తీసుకొన్నారు. అర్ధరాత్రి తుపాను తీరం దాటిన క్రమంలో తీవ్రమైన ఈదురు గాలులు, భారీ వర్షాల మూలంగా కలిగిన నష్టంపై వివరాలు తెలుసుకున్నారు.పలు ప్రాంతాల్లో చెట్లు విరిగిపడటంతో విద్యుత్ తీగలు పడటం, అదే విధంగా విద్యుత్ స్తంభాలు నేలకొరిగిన క్రమంలో వాటి పునరుద్ధరణను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు.

## బాధితులకు నిత్యావసర సరుకులను వెంటనే పంపిణీ చేయాలి



**అమరావతి, అక్టోబరు 29 :** మొంథా తుఫాను దృష్ట్యా వచ్చే 48 గంటల పాటు అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశం చేశారు. మొంథా తుఫాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో (బుధవారం) రాష్ట్ర సచివాలయంలో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో హోం మంత్రి వంగలపూడి అనిత, ప్రభుత్వ సీఎస్ కె.విజయానంద్, ఆర్టీజీ సెక్రటరీ కాటంనేని భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకి కీలక ఆదేశాలు జారీ చేశారు మంత్రి నారా లోకేష్.వర్షాలతో రహదారులపై పేరుకుపోయిన మట్టి, బురదను తొలగించేందుకు అగ్నిమాపక శాఖ తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో గృహాలు, వాణిజ్య సముదాయాలకు వందశాతం విద్యుత్‌ను పునరుద్ధరించాలని ఆజ్ఞాపించారు. వర్షాలకు దెబ్బతిన్న వివిధ పంటలను కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవడంతో పాటు పంటనష్టం అంచనాలను రూపొందించాలని నిర్దేశించారు. మొంథా తుఫాను ప్రభావంతో జరిగిన ప్రాణనష్టం, దెబ్బతిన్న నిర్మాణాలను అధికారులు నివేదించాలని సూచించారు మంత్రి నారా లోకేష్.వంతెనలు, కల్వర్టులను పర్యవేక్షించడంతో పాటు వర్షాల ధాటికి దెబ్బతిన్న చెరువులు, కుంటలు, కాలువగట్లను పటిష్టపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని మార్గనిర్దేశం చేశారు. ముంపు ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడంతో పాటు పాముకాటుకు ఉపయోగించే యాంటీ వీనం ఔషధాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. పారిశుద్ధ్యం నిర్వహణతో పాటు ముంపు ప్రాంతాల్లో ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించేం దుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మత్స్యకారులు, తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు అవసరమైన నిత్యావసర సరుకులను వెంటనే పంపిణీ చేయాలని మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశం చేశారు.

## రాబోయే నాలుగు రోజులు చాలా కీలకమైనవి



**అమరావతి, అక్టోబరు 29:** మొంథా తుఫానుదృష్ట్యా రాబోయే నాలుగు రోజులు చాలా కీలకమైనవని.. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్యా, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. మొంథా తుఫానుతో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టామని తెలిపారు. పై నుంచి కింది స్థాయి అధికారుల వరకు సీఎం చంద్రబాబు నిరంతరం ముందస్తుగా అప్రమత్తం చేశారని వివరించారు. సీఎం చంద్రబాబు ఆర్టీజీఎస్‌లో కూర్చుని తుఫాన్ పరిస్థితులపై ఎప్పటికప్పుడూ సమీక్షిస్తూ.. అధికారులకి తగిన ఆదేశాలు ఇచ్చారని పేర్కొన్నారు మంత్రి సత్యకుమార్ యాదవ్.తుఫాను నేపథ్యంలో ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా సీఎం చంద్రబాబు ముందస్తు చర్యలు తీసుకున్నారని చెప్పుకొచ్చారు. పెద్ద విపత్తు నుంచి రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు కాపాడారని ఉద్ఘాటించారు. సీఎం చర్యలతో ప్రజలు అంతా ఊపిరి పీల్చుకుంటున్నారని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర ప్రభుత్వం సైతం ఢిల్లీలోనూ కంట్రోల్ రూం ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సహకారం అందించారని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడూ చర్యలు తీసుకోవడం ద్వారా తుఫాను విపత్తు నుంచి ఏపీని కాపా డారని నొక్కిచెప్పారు మంత్రి సత్యకుమార్ యాదవ్.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా 2555 మంది గర్భిణులను ఆస్పత్రులకు తరలించి ప్రసవం కోసం వైద్యం అందించామని చెప్పుకొచ్చారు. తుఫాను ప్రాంతాల్లో మందుల కొరత లేకుండా వైద్యా, ఆరోగ్యశాఖ చర్యలు తీసుకుందని స్పష్టం చేశారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో క్లోరినేషన్ చేస్తూ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో 671 అంబులెన్సులు, 885.. 104 సంచార వాహనాలను అందుబాటులో ఉంచామని వెల్లడించారు. ప్రజలు వ్యక్తిగత , పరిసరాల పరిశుభ్రత పాటించాలని, ప్రజలు కాచి వడబోసిన నీటినే తాగాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచించారు.

## జగన్ లండన్ పర్యటనపై సీబీఐ పిటిషన్



**హైదరాబాద్/అమరావతి, అక్టోబర్ 29:** అక్రమాస్తుల కేసులో ప్రధాన నిందితుడు (ఏ1), ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లండన్ పర్యటనపై సీబీఐ వేసిన పిటిషన్‌పై న్యాయస్థానం (బుధవారం) తీర్పు ఇచ్చింది. సీబీఐ వేసిన పిటిషన్‌ను కోర్టు డిస్మిస్ చేసింది. తన పెద్ద కుమార్తెను చూసేందుకు జగన్ ఈనెల 11న లండన్ వెళ్లిన విషయం తెలిసిందే. అయితే బెయిల్ షరతులను ఉల్లంఘిస్తూ జగన్.. తన సొంత ఫోన్ నెంబర్‌ను వెల్లడించలేదంటూ సీబీఐ పిటిషన్ దాఖలు చేసింది. లండన్ పర్యటనలో ఉన్న సమయంలో మాజీ సీఎంకు మూడు సార్లు కాల్ చేశామని.. కానీ ఆయన ఇచ్చిన నెంబర్ పనిచేయలేదని సీబీఐ తెలిపింది.ఉద్దేశపూర్వకంగానే పని చేయని నెంబర్ ఇచ్చారని సీబీఐ వాదనలు వినిపించింది. ఇకపై జగన్ విదేశీ పర్యటనలకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వొద్దని కోర్టును అభ్యర్థించింది. అయితే అసలు జగన్ ఫోన్ వాడరని.. గతంలో కూడా తన సిబ్బంది ఫోన్ నెంబర్లు ఇచ్చారని ఆయన తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. ఇరువురి వాదనలు విన్న నాంపల్లి సీబీఐ కోర్టు... సీబీఐ వేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. ఈ పిటిషన్‌పై ఈనెల 22న వాదనలు జరుగగా. కోర్టు ఈరోజు తీర్పునిచ్చింది.కాగా.. ఈనెల 1 నుంచి 30 తేదీ మధ్య 15 రోజుల పాటు లండన్‌లో ఉన్న తన పెద్ద కుమార్తె వద్దకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాల్సిందిగా జగన్ కోరగా.. షరతులతో కూడిన అనుమతిని సీబీఐ కోర్టు ఇచ్చిన విషయం తెలిసిందే. పర్యటన వివరాలు, ఫోన్ నెంబర్లు, ఈమెయిల్ ఐడీ ఇవ్వడంతో పాటు పర్యటన ముగిసిన తర్వాత ప్రత్యక్షంగా కోర్టుకు హాజరుకావాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ క్రమంలో ఈనెల 11న జగన్ లండన్ పర్యటనకు బయలుదేరి వెళ్లారు. అయితే విదేశీ పర్యటనలో ఉన్న జగన్‌కు సీబీఐ మూడు సార్లు ఫోన్ చేసినప్పటికీ అది కలవకపోవడంతో గత వారం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. కోర్టు విధించిన షరతులను జగన్ ఉల్లంఘించారంటూ సీబీఐ తన పిటిషన్‌లో పేర్కొంది

## గోశాల నిర్వహణ సరిగ్గా లేదంటే అప్పుడు కేసులు పెట్టారు




**అమరావతి, అక్టోబరు 29:** టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడిపై మాజీ చైర్మన్, వైసీపీ అధినేత భూమన కరుణాకర్ రెడ్డి మండిపడ్డారు. ఆయన చైర్మన్ పదవి స్వీకరించినప్పటి నుంచి గోశాలలను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. గోశాలను ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వాలన్న ఆలోచన తప్పే కదా అని ప్రశ్నించారు.గోశాల నిర్వహణ సరిగ్గా లేదు అనే విషయం బోర్డు దృష్టికి వచ్చింది అని టీటీడీ చైర్మన్ బి.ఆర్ నాయుడు స్వయంగా చెప్పారని భూమన కరుణాకర్ రెడ్డి గుర్తుచేశారు. గోశాల నిర్వహణకు ప్రత్యేక కమిటీని వేసి నిపుణుల కమిటీని వేసి గోశాలను స్వచ్ఛంద సేవా సంస్థలకు ఎవరికైనా సంస్థలకు ఇచ్చేటువంటి ఆలోచన ఉందన్నారని తెలిపారు. వచ్చే బోర్డు సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకుం టామని అన్నారని చెప్పారు.సరిగ్గా ఏప్రిల్ నెలలో నేను గోశాల నిర్వహణ సరిగ్గా లేనందువలన గోవులకు అపాయకర మైనటు వంటి పరిస్థితి వచ్చిందని.. గోవుల మరణాలు జరిగాయని చెప్పాను కదా అని ఈ సందర్భంగా బీఆర్ నాయుడికి భూమన కరుణాకర్ రెడ్డి గుర్తుచేశారు. బోర్డు సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డిని తనపై ఉసిగొల్పి గోవుల మరణం నేను ప్రకటించడం కారణంగా మత విద్వేషాలను, హిందూ ధార్మికతను దెబ్బతీస్తున్నానని, మతవిద్వేషాలను రెచ్చగొడుతున్నాడు అని నామీద అనేక సెక్షన్లతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని తెలిపారు. కేసు రిజిస్టర్ కూడా చేశారని.. దానిపై విచారణకు కూడా హాజరయ్యానని పేర్కొన్నారు. నిన్న ప్రెస్‌మీట్‌లో బహిరంగంగా మీరు కూడా గోశాల నిర్వహణ సరిగ్గా లేదని అన్నారు కాబట్టి.. నా మీద ఏ సెక్షన్లతో కేసులు పెట్టారో.. అవే సెక్షన్లు మీకు కూడా వస్తాయని బీఆర్ నాయుడిని ఉద్దేశించి అన్నారు.గోశాల సంరక్షణ బాధ్యత సరిగ్గా లేదు అని చెప్పిన దానికి నామీద అనేక నిందారోపణలు వేశారని బీఆర్ నాయుడు అన్నారు. నన్ను గోశాలకు రానివ్వకుండా 8 మంది శాసనసభ్యులతో అక్కడ పెద్ద ఎత్తున రాద్ధాంతం చేయించి పాలకమండలి సభ్యులు కూడా అక్కడ ఉన్నారని తెలిపారు. నేను గతంలో చెప్పిందే బీఆర్ నాయుడు నిన్న మీడియా సమావేశంలో చెప్పారని అన్నారు.దాదాపు 70ఏళ్లుగా టీటీడీ ఆధ్వర్యంలో అతి గొప్పగా నిర్వహిస్తున్న గోశాల బీఆర్ నాయుడు టీటీడీ చైర్మన్ అయిన తర్వాత నిర్వీర్యం అయిపోయిందని భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. దీన్ని ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వాలా అన్నటువంటి ఆలోచన రావటం కూడా తప్పే కదా అని ప్రశ్నిం చారు. మీ హయాంలో మీరు వైకుంఠ ఏకాదశి నిర్వహణను సరిగ్గా చేయలేరని.. గోశాలను సరిగ్గా నిర్వహించలేరని విమర్శిం చారు. అంటే మీ పాలకమండలి నిర్వాహంలో మీరు ఏ విషయాన్ని కూడా సమర్థవంతంగా చేయలేరని అన్నారు. ఒక వాస్తవాన్ని ప్రజలకు తెలియజే యాలనే ఆరోజు ప్రయత్నించానని భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. కానీ నా మీద అకార ణంగా అనేక సెక్షన్లతో కేసులు పెట్టారని మండి పడ్డారు. కానీ ఇవాళ గోశాల నిర్వహణ సరిగ్గా లేదన్న వాస్తవాన్ని మీరే ఒప్పుకున్నారని స్పష్టం చేశారు. దీని ద్వారా మీరు నామీద పెట్టిన కేసుల న్నీ కూడా నన్ను భయపెట్టేందుకు పెట్టినవే అని అందరికీ తెలిసిందని వ్యాఖ్యానిం చారు. ఇలాంటి తప్పులు మీరెన్ని చేసినా ఒక పూర్వ చైర్మన్‌గా నా బాధ్యత అని స్పష్టంచేశారు.

## జగన్ హయాంలో రాజకీయంగా లబ్ధి పొందేందుకు జిల్లాలు పునర్విభజించారు



**అమరావతి, అక్టోబరు 29 :** గత వైసీపీ ప్రభుత్వం అశాస్త్రీయంగా జిల్లాలని పునర్విభజించిదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్‌విమర్శలు చేశారు. జగన్ హయాంలో రాజకీయంగా లబ్ధి పొందేందుకు జిల్లాలు పునర్విభజించిదని ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో పరిపాలన సౌలభ్యం ఉండేలా చర్యలు తీసుకున్నామని చెప్పుకొచ్చారు. పరిపాలన సక్రమంగా జరిగేలా జిల్లాలు పునర్విభజలో మార్పులు, చేర్పులు చేశామని స్పష్టం చేశారు. సోమవారం లేదా మంగళవారం మరోసారి భేటీ అయ్యి తుది నివేదిక సిద్ధం చేసి సీఎం చంద్రబాబుకి ఇస్తామని పేర్కొన్నారు మంత్రి అనగాని సత్యప్రసాద్.జిల్లాల పునర్వ్యవస్థీకరణపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కేబినెట్ సబ్ కమిటీ ఇవాళ(బుధవారం) ఏపీ సచివాలయంలో సమావేశం అయింది. ఈ సమావేశానికి మంత్రులు నారాయణ, వంగలపూడి అనిత, నాదెండ్ల మనోహర్, అనగాని సత్య ప్రసాద్, నిమ్మల రామానాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై మంత్రులు చర్చించారు. సీఎం చంద్రబాబుతో) మంత్రి వర్గ ఉపసంఘం సమావేశమైంది. సీఎం చంద్రబాబు ఇచ్చిన సూచనలపై అధికారులతో మంత్రులు చర్చిస్తున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు మంత్రి అనగాని సత్యప్రసాద్.గత జగన్ ప్రభుత్వ హయాంలో అశాస్త్రీయంగా జరిగిన జిల్లాల విభజనను సరిదిద్దడంపై ఈ సమావేశంలో చర్చించామని తెలిపారు. జిల్లాల విభజనతో ఉన్న ఇబ్బందులను తీరుస్తామని ఎన్నికల సందర్భంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఆ హామీని నెరవేర్చే విధంగా ఇచ్చిన నివేదికపై సీఎం చంద్రబాబు కొన్ని మార్గదర్శకాలు ఇచ్చారని చెప్పుకొచ్చారు. వాటితోపాటు లో ఉన్న మంత్రులు ఇచ్చిన సూచనలను కూడా కూలంకుషంగా చర్చించామని పేర్కొన్నారు. మండలాలు, పంచాతీయలు విభజన చేయకుండా నియోజకవర్గమంతా ఒకే డివిజన్‌లో ఉండాలని నిర్ణయించామని అన్నారు. మరోసారి ఈ విషయంపై సమావేశమై నివేదికను రూపొందించి సీఎంకు అందజేస్తామని స్పష్టం చేశారు మంత్రి అనగాని సత్యప్రసాద్.

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# నితీష్ రిమోట్ కంట్రోల్ బీజేపీ చేతుల్లో ఉంది



**ముజఫర్‌పూర్:** బిహార్‌కు రెండు నెలలుగా ముఖం చూపించడం లేదంటూ తనపై బీజేపీ చేస్తున్న ఆరోపణలను కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ తిప్పికొట్టారు. ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఫేస్ చూపిస్తూ రిమోట్ కంట్రోల్ మాత్రం బీజేపీ తమ చేతుల్లో పెట్టుకుందని, సామాజిక న్యాయానికి పాతరేసిందని విమర్శించారు. ముజఫర్‌పూర్ లో బుధవారంనాడు జరిగిన ఎన్నికల ర్యాలీలో రాహుల్ మాట్లాడుతూ, నితీష్ నాయకత్వం అంటూ బయటకు చూపిస్తూ అసలైన పవర్ అంతా తమ చేతుల్లోనే బీజేపీ పెట్టుకుందని, ఆయన ఫేస్ వాడుకుంటూ రిమోట్ తమ చేతుల్లో పెట్టుకుందని అన్నారు. సామాజిక న్యాయానికి బీజేపీ వ్యతిరేకం బిహార్‌లో సామాజిక సమానత్వం, సామాజిక న్యాయం లేవని, కేవలం ముగ్గురు నలుగురు బీజేపీ నేతలు రిమోట్ కంట్రోల్‌ను తమ చేతుల్లో పెట్టుకున్నారని రాహుల్ ఆరోపించారు. దీనిని దృష్టిలో ఉంచుకునే దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని తాను పార్లమెంటులో డిమాండ్ చేశానని చెప్పారు. ఇదే మాట లోక్‌సభలో ప్రధానమంత్రికి నేరుగా సూచించానని, అయితే ఆయన ఒక్క మాట కూడా మాట్లాడలేదని అన్నారు. సామాజిక న్యాయానికి బీజేపీ పూర్తిగా వ్యతిరేకమని, దాన్ని వాళ్లు కోరుకోవడం లేదని తప్పుపట్టారు. నితీష్ కుమార్ రెండు దశాబ్దాల పాలనలో బిహార్ ప్రజలు ఎలాంటి ప్రగతికి నోచుకోలేదని రాహుల్ విమర్శించారు. 'బిహార్‌లో సొంత ప్రజలకే భవిష్యత్తు లేదు. ఇది నిజం' అని అన్నారు. తాను బాగా వెనుకబడిన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తినని నితీష్ తరచు చెబుతుంటారని, అయితే ప్రజలకు కనీస అవసరాలు అందించడంలో సైతం ఆయన విఫలమయ్యారని ఆరోపించారు. విద్య, ఆరోగ్యం. ఉపాధి విషయంలో నితీష్ గత 20 ఏళ్లలో ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. 'మీ కోసం ఏమి చేయని బిహార్ అవసరమా? అలాంటి బిహార్ మనకు అవసరం లేదు. ఆరోగ్యం, విద్య, ఉపాధి పుష్కలంగా ఉండే బిహార్ మనకు కావాలి' అని అన్నారు. కాగా, 243 మంది సభ్యుల బిహార్ అసెంబ్లీకి నవంబర్ 6,11 తేదీల్లో ఎన్నికలు జరుగనుండగా, నవంబర్ 14న ఫలితాలు వెలువడతాయి.

# అది మహాగఠ్‌బంధన్ కాదు దొంగబంధన్- ఆ కూటమి అధికారంలోకి వస్తే కార్యకర్తలు జైల్లో ఉంటారా



బిహార్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆర్?జేడీ, కాంగ్రెస్ కూటమిపై విమర్శలు గుప్పించారు. కేంద్ర ప్రభుత్వం అరెస్ట్ చేసిన పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పీఎఫ్ఐ) సంస్థకు చెందిన కార్యకర్తలను మహాగఠ్ బంధన్ బిహార్‌లో అధికారంలోకి వస్తే జైలులోనే ఉంటారా? అని ప్రశ్నించారు. పట్నాలోని ఫుల్వారీ షరీఫ్‌లో పీఎఫ్ఐ కార్యకర్తలు చురుకుగా ఉన్నారని ఆరోపించారు. దర్భాంగాలో జరిగిన ర్యాలీలో మహాగఠ్ బంధన్‌పై అమిత్ షా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.'అది మహాగఠ్ బంధన్ కాదు దొంగ బంధన్"పీఎఫ్ఐ సంస్థను ఎన్‌డీఏ ప్రభుత్వమే నిషేధించింది. దేశవ్యాప్తంగా సోదాలు నిర్వహించి పీఎఫ్ఐ కార్యకర్తలను జైలులో పెట్టాం. బిహార్‌లో ఆర్‌జేడీ–కాంగ్రెస్ కూటమి అధికారంలోకి వస్తే పీఎఫ్ఐ కార్యకర్తలు జైలులోనే ఉంటారా బీజేపీ చాలా మంది యువకులకు టికెట్లు ఇచ్చింది. కానీ ఆర్?జేడీ, కాంగ్రెస్ పార్టీలు యువతకు టికెట్లు ఇవ్వలేదు. ఎందుకంటే ఆర్‌జేడీ అధినేత లాలూ ప్రసాద్ తన కుమారుడు తేజస్వీ యాదవ్‌ను బిహార్ ముఖ్యమంత్రిగా, కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ తన కుమారుడు రాహుల్‌ను ప్రధానిగా చేయాలని కోరుకుంటున్నారు. లాలూ ప్రసాద్ దాణా, ల్యాండ్ ఫర్ జాబ్ స్కామ్‌లో ఉన్నారు. కాంగ్రెస్ రూ. 12 లక్షల కోట్ల అవినీతి కేసుల్లో చిక్కుకుంది. అది మహాగఠ్ బంధన్ కాదు 'దొంగ బంధన్" అని అమిత్ షా వ్యాఖ్యానించారు. ఎన్‌డీఏ ప్రభుత్వం బిహార్‌లోని 8.52 కోట్ల మందికి ఉచిత రేషన్ ఇస్తుందని, మఖానా బోర్డును ఏర్పాటు చేసిందని అమిత్ షా తెలిపారు. గృహ వినియోగదారులకు 125 యూనిట్ల ఉచిత విద్యుత్?ను అందిస్తోందని గుర్తు చేశారు. దర్భాంగాకు త్వరలో మెట్రో రైలు వస్తుందని, ఇప్పటికే విమానాశ్రయం నిర్మితమైం దని పేర్కొన్నారు. ఎయిమ్స్ నిర్మాణ దశలో ఉందని వెల్లడించారు. మిథిలాలో సీతాదేవి ఆలయం నిర్మిస్తున్నామని, ఆమె సందర్శించిన అన్ని ప్రదేశాలు రామ్ సర్క్యూట్‌కు అనుసంధానిస్తామని హామీ ఇచ్చారు. ఎన్?డీఏ సర్కార్ ప్రభుత్వం మైథిలికి అధికారిక హోదా ఇచ్చిందని అన్నారు."550 ఏళ్లు రామ్ లల్లా ఒక గుడారంలో ఉన్నాడు. మేము అయోధ్యలో ఒక గొప్ప రామాలయాన్ని నిర్మించాం. ఆర్జేడీ, కాంగ్రెస్, టీఎంసీ, బీఎస్పీ, ఎస్పీ రామాలయ నిర్మాణాన్ని వ్యతిరేకించాయి. కాంగ్రెస్, లాలూ ప్రసాద్ యాదవ్ అండ్ కంపెనీ 70 ఏళ్లుగా ఆర్టికల్ 370ని రక్షించాయి. దాన్ని 2019 ఆగస్టు 5న శాశ్వతంగా రద్దు చేశాం. శత్రుదేశం పాక్?పై ఒకసారి సర్జికల్ స్ట్రైక్ చేశాం. మరొకరి వైమానిక దాడులు జరిపాం. మూడోది ఆపరేషన్ సిందూర్. ఈ చర్యల ద్వారా శత్రుదేశానికి తగ్గిన బుద్ధి చెప్పాం." అని అమిత్ షా వ్యాఖ్యానించారు.నెహ్రూ జయంతికి అదే తగిన నివాళి : రాజ్ నాథ్ సింగ్బిహార్‌లో ఎన్డీఏ 2/3 వంతు మెజారిటీ సాధించి నవంబర్ 14న నెహ్రూ పుట్టినరోజున ఆయనకు తగిన నివాళి అర్పిస్తుందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ తెలిపారు. బిహార్‌కు గూండా రాజ్ అవసరం లేదని ఎద్దేవా చేశారు. బిహార్ సీఎం నీతీశ్ కుమార్ ఆర్జేడీ జంగిల్ రాజ్ పాలన వల్ల జరిగిన నష్టాన్ని అరికట్టడంలో చాలావరకు విజయం సాధించారన్నారు. ప్రతిపక్ష పార్టీలుచొరబాటుదారుల ఓట్లను పొందాలనుకుంటున్నాయని విమర్శించారు. పట్నాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో మహాగఠ్ బంధన్ పై రాజ్ నాథ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు."ఆర్జేడీ ప్రపంచవ్యాప్తంగా బిహార్‌ను అప్రతిష్టపాలు చేసింది. బిహార్?ను ఆటవిక రాజ్యం రోజులకు తీసుకెళ్తారా? లేదా అభివృద్ధి మార్గంలో కొనసాగిస్తారా?. రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ఒక ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని ఆర్జేడీ బూటకపు హామీ ఇచ్చింది. నీతీశ్ 20 ఏళ్ల పాలనలో ఆయనపై ఎటువంటి అవినీతి ఆరోపణ రాలేదు. లాలూ కుటుంబం మొత్తం అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. మహాగఠ్ బంధన్ అధికారంలోకి వస్తే వక్ఫ్ చట్టాన్ని రద్దు చేస్తామని తప్పుడు వాగ్దానం చేసింది. పార్లమెంటులో ఆమోదం పొందిన చట్టాన్ని వారు రద్దు చేయలేరు. బీజేపీ మత, కుల రాజకీయాలను పాల్పడదు. న్యాయమైన, స్వచ్ఛమైన రాజకీయాలు చేస్తుంది. ఓబీసీ కమిషన్‌కు రాజ్యాంగ హోదా ఇచ్చింది రాహుల్ గాంధీ కాదు, ప్రధాని మోదీ" అని రాజ్ నాథ్ సింగ్ తెలిపారు.

# తొలి విడత బరిలో ఇద్దరు డిప్యూటీ సీఎంలు, 14మంది మంత్రులు- వీరి ప్లస్‌లు, మైనస్‌లు ఏంటి




బిహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి విడత పోలింగ్‌లో ఇద్దరు డిప్యూటీ సీఎంలు సహా 16 మంది మంత్రుల భవితవ్యం తేలనుంది. నవంబరు 6న 121 అసెంబ్లీ స్థానాల్లో పోలింగ్ జరగనుండగా, ప్రధానమైన 16 సీట్ల వైపే అందరి చూపులు ఉన్నాయి. వీటిలో 11 చోట్ల బీజేపీ మంత్రులు, 5 చోట్ల జేడీయూ మంత్రులు పోటీ చేస్తున్నారు. ఈ జాబితాలో డిప్యూటీ సీఎంలు సామ్రాట్ చౌదరి, విజయ్ సిన్హా కూడా ఉన్నారు. విపక్ష కూటమి సీఎం అభ్యర్థి తేజస్వి యాదవ్ పోటీ చేస్తున్న స్థానంలోనూ తొలివిడతలోనే ఓటింగ్ జరగనుంది. రాష్ట్ర మంత్రుల భవితవ్యం ఎలా ఉండబోతోంది వారి ప్లస్‌లు, మైనస్‌లు ఏమిటి ఆయా సీట్లలో ఫలితాలను ఏయే అంశాలు ప్రభావితం చేయబోతున్నాయి ఈ కథనంలో తెలుసుకుందాం. డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి : తారాపుర్‌బిహార్ డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి ప్రస్తుతం బీజేపీ ఎమ్మెల్సీగా ఉన్నారు. తొలిసారిగా ఆయన సొంత జిల్లా ముంగేర్‌లోని తారాపుర్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. ఈ స్థానంతో సామ్రాట్ చౌదరి తల్లిదండ్రులకు బలమైన బంధం ఉంది. ఆయన తండ్రి శకుని చౌదరి 23 ఏళ్ల పాటు ఈ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా సేవలు అందించారు. 1985 నుంచి 2015 మధ్యకాలంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్, సమతా పార్టీ, ఆర్‌జేడీ, హిందుస్థానీ అవామ్ మోర్చాల నుంచి శకుని చౌదరి ఎన్నికయ్యారు. శకుని చౌదరి సతీమణి, సామ్రాట్ చౌదరి తల్లి పార్వతీదేవి కూడా తారాపుర్ స్థానం నుంచి మూడేళ్లు ఎమ్మెల్యేగా పనిచేశారు. 2019లోనే బీజేపీలో శకుని చౌదరి జాయిన్ అయ్యారు. గత 30 ఏళ్లలో ఒక్కసారి కూడా ఈ సీటును బీజేపీ గెలవలేదు. 2015, 2020 అసెంబ్లీ ఎన్నికల్లోనూ తారాపుర్ నుంచి జేడీయూ పార్టీ అభ్యర్థే గెలిచారు. డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి కోసం ఈ సీటును బీజేపీకి జేడీయూ ఇచ్చింది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే ఆయనకు ఉజ్వల రాజకీయ భవిష్యత్తు ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో ఏర్పడిన వ్యతిరేకత ప్రభావం ఆయనపై పడుతుందనే అంచనాలు వెలువడుతున్నాయి. ఈ అసమ్మతిని చల్లార్చడానికి ఇటీవలే బీజేపీ పెద్దలు ప్రయత్నాలు చేశారు. ఈ సవాళ్లను ఎదురీది ఆయన గెలిస్తే, బీజేపీలో విజయ్ కుమార్ సిన్హా స్థాయి మరింత పెరుగుతుంది. మళ్లీ ఉప ముఖ్యమంత్రి ఛాన్స్ దక్కుతుంది. ఆరోగ్యశాఖ మంత్రి మంగళ్ పాండే : సివాన్‌బిహార్ ఆరోగ్యశాఖ మంత్రి మంగళ్ పాండే ప్రస్తుతం బీజేపీ ఎమ్మెల్సీగా ఉన్నారు. తొలిసారిగా ఆయన సివాన్ స్థానం నుంచి అసెంబ్లీకి పోటీ చేస్తున్నారు. సివాన్ అనేది మంగళ్ పాండే సొంత జిల్లా. ఆరోగ్యశాఖ మంత్రిగా రాష్ట్రానికి అందించిన సేవలే తనను గెలిపిస్తాయని ఆయన అంటున్నారు. ఈ ఎన్నికల్లో మంగళ్ పాండే గెలిస్తే, ఆయన మంత్రి కాకుండా ఎవరూ ఆపలేరు. రాష్ట్రం నుంచి కేంద్ర స్థాయి వరకు బీజేపీలో ఆయనకు బలమైన పట్టు ఉంది. సీఎం నీతీశ్ కుమార్‌తోనూ మంచి సంబంధాలు ఉన్నాయి. అందుకే కీలకమైన ఆరోగ్యశాఖను మంగళ్ పాండేకు కేటాయించారు. రహదారుల శాఖ మంత్రి నితిన్ నవీన్ : బంకీపుర్‌బిహార్ రహదారుల నిర్మాణ శాఖ మంత్రి నితిన్ నవీన్ బంకీపుర్ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఇప్పటివరకు ఈ స్థానం నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఆయన హ్యాట్రిక్ కొట్టారు. 2006 అసెంబ్లీ ఉప ఎన్నికలో, 2010, 2015, 2020 అసెంబ్లీ ఎన్నికల్లో నితిన్ నవీన్ గెలిచారు. ఈయన తండ్రి నవీన్ కిశోర్ ప్రసాద్ సిన్హా బీజేపీ సీనియర్ నేత. 1995, 2000, 2005 అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి బంకీపుర్ ఎమ్మెల్యే అయిన రికార్డు నవీన్ కిశోర్ ప్రసాద్ సిన్హా సొంతం. మొత్తం మీద ఈ స్థానంలో నితిన్ నవీన్ కుటుంబానికి బలమైన పట్టు ఉంది. సామాజిక, కుల సమీకరణాలు సైతం ఆయనకు అనుకూలంగా ఉన్నాయి. దీంతో ఈ ఎన్నికల్లోనూ ఈజీగా గెలిచే అవకాశాలు ఉన్నాయి.

# రూ. 500కే గ్యాస్ సిలిండర్- బీజేపీ రిమోట్ కంట్రోల్‌లో నీతీశ్‌కుమార్ ప్రభుత్వం



**బిహార్ :** భారతీయ జనతా పార్టీ బిహార్‌లో రిమోట్ కంట్రోల్ ద్వారా నీతీ శ్‌కుమార్ ప్రభుత్వాన్ని నడిపిస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. అధికారం కోసం నీతీశ్ కుమా ర్‌ను ఆ పార్టీ వాడుకుంటోందని విమర్శించారు. బిహార్‌లో అసెంబ్లీ ఎన్ని కల ప్రచారంలో భాగంగా ముజఫర్‌పుర్ సభలో అగ్రనేత తేజస్వీ యాదవ్‌తో కలిసి రాహుల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగాపై రాహుల్‌గాంధీ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ సర్కార్ సామాజిక న్యాయానికి వ్యతిరేకమన్నారు."బిహార్‌లో బిహారీలకు ఎలాంటి భవిష్యత్తు లేదు. ఇది వాస్తవం. బిహార్‌లో 20ఏళ్లుగా నీతీశ్ కుమార్ ప్రభు త్వాన్ని నడిపిస్తున్నారు. ఆయన తనను తాను వెనుకబడినవర్గంగా చెప్పుకుంటారు. నేను మిమ్మల్ని అడగాలనుకుంటున్నాను. బిహార్‌లో విద్య, ఆరోగ్యం, ఉపాధి కోసం గత 20ఏళ్లలో నీతీశ్ కుమార్ ఏం చేశారో చెప్పండి. మీకు ఇక్కడ ఏమీ దొరక్కపోయినా అదానీకి మాత్రం ఒకట్రొండు రూపాయలకు భూమి లభిస్తుంది. మీకు మాత్రం ఉద్యోగాలు లేవు. అలాంటి బిహార్ మనకొద్దు. మనకు ఆరోగ్యం, విద్య, ఉపాధి లభించే బిహార్ కావాలి. దేశసంపద కొంతమంది సంపన్నుల చేతుల్లోకి వెళ్లిపోతోంది. బిహార్ వంటి ప్రాంతాలు పేదరికంలో కూరుకుపోవడానికి ఇదే కారణం. నోట్ల రద్దు వల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు జరిగిన నష్టంపై ప్రధాని మోదీ మౌనంగా ఉన్నారు."రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేతరూ. 500కే గ్యాస్ సిలిండర్మహాగఠ్‌బంధన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బిహార్‌లో వలసలకు ముగింపు పలుకుతామని %=జీణ% అగ్రనేత తేజస్వీ యాదవ్ హామీ ఇచ్చారు. బిహార్‌ను నేరరహితంగా, అవినీతిరహితంగా మారుస్తామన్నారు. తనకు ఒక్క అవకాశం ఇస్తే బిహార్‌ను దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా మారుస్తానని తేజస్వీ యాదవ్ హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రూ. 500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని ప్రకటించారు. ఇటీవల కాలంలో ఎన్డీయే ప్రభుత్వం రాష్ట్రంలో తీసుకున్న అనేక ప్రజాకర్షక చర్యలు గతంలో తాను ఇచ్చిన హామీలకు నకలు అని ఎద్దేవా చేశారు. అవినీతి, శాంతిభద్రతలపై రాజీలేని వైఖరిని అవలంబిస్తానని, బయటి వ్యక్తుల నియంత్రణలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దెదించాలని పిలుపునిచ్చారు."20ఏళ్ల నీతీశ్ కుమార్, 11ఏళ్ల మోదీ పాలన తర్వాత కూడా బిహార్ దేశంలోనే అత్యంత పేదరాష్ట్రంగా ఉంది. బిహార్‌లో నిరుద్యోగం ఎక్కువగా ఉంది. ధరలు, వలసలు ఎక్కువగా ఉన్నాయి. తేజస్వీకి ఒక్క అవకాశం ఇస్తే ఉద్యోగం గ్యారంటీ. ప్రభుత్వం ఏర్పాటైన 20రోజుల్లో చట్టం తెస్తాం. ఏ కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగం లేదో ఆ కుటుంబానికి ఉద్యోగం ఇస్తాం."

# కారు లేని అబ్బాయిలతో అమ్మాయిలకు పెళ్లి చేయరు




**బెంగళూరు:** కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. కారు లేని అబ్బాయిలకు తమ అమ్మాయిలను ఇచ్చి జనం పెళ్లి చేయబోరని అన్నారు. ఈ సామాజిక సమస్యను పరిష్కరించడానికే బెంగళూరు సొరంగం రోడ్డు ప్రాజెక్టు చేపడుతున్నట్లు తెలిపారు. ఆ రాష్ట్రంలోని ప్రతిపక్ష బీజేపీ ఈ ప్రాజెక్టును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. ఈ నేపథ్యంలో ఆ పార్టీ ఎంపీ తేజస్వి సూర్య, మంగళవారం డీకే శివకుమార్‌ను కలిశారు. పర్యావరణానికి ముప్పు కలిగించే సొరంగం రోడ్డు ప్రాజెక్టును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బస్సులు, మెట్రో రవాణాను విస్తరించాలని సూచించారు.కాగా, బీజేపీ ఎంపీతో సమావేశం తర్వాత డీకే శివకుమార్ మీడియాతో మాట్లాడారు. జనం కార్లు కొనడం వెనుక ఉన్న సామాజిక బాధ్యతలను తేజస్వి సూర్య అర్థం చేసుకోలేదని అన్నారు. 'మీరు మీ వాహనాన్ని తీసుకురాకుండా నేను ఆపగలనా? ఇది సామాజిక బాధ్యతకు సంబంధించిన విషయం. ప్రజలు తమ కుటుంబాలతో కలిసి తమ సొంత వాహనాల్లో ప్రయాణించడానికి ఇష్టపడతారు. వారు తమ కార్లను ఉపయోగించకుండా మనం నిరోధించగలమా? కార్లను ఇంట్లో వదిలి ప్రజా రవాణాను ఉపయోగించమని తమ నియోజకవర్గ ప్రజలకు ఎంపీలు విజ్ఞప్తి చేయవచ్చు. ఎంతమంది దానిని నిజంగా అనుసరిస్తారో చూద్దాం. నేడు ప్రజలు తమ కుమార్తెలను కారు లేని అబ్బాయిలకు ఇచ్చి వివాహం చేయడానికి కూడా వెనుకాడతారు' అని అన్నారు. ఐటీ రాజధానిలో ట్రాఫిక్ సమస్యలకు సొరంగం రోడ్డు ప్రాజెక్టు దీర్ఘకాలిక పరిష్కారమని ఆయన స్పష్టం చేశారు.

# బాలిక పైనుంచి కారు నడిపిన మైనర్ బాలుడు



**అహ్మదాబాద్:** మైనర్ బాలుడు కారు డ్రైవ్ చేశాడు. ఒక వీధి మలుపులో మూడేళ్ల బాలిక పైనుంచి కారు నడిపాడు. అదృష్టవశాత్తు ఆ బాలిక ప్రాణాలతో బయటపడింది. అయితే కారు నడిపిన ఆ బాలుడిపై ఆ చిన్నారి తల్లిదండ్రులు దాడి చేశారు. ఆ తర్వాత పోలీసులకు సమాచారం ఇచ్చారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఈ సంఘటన జరిగింది. బుధవారం ఉదయం శివ్ బంగ్లా రెసిడెన్షియల్ ప్రాంతంలోని వీధిలో కొందరు పిల్లలు ఆడుకుంటున్నారు. కాగా, ఒక మైనర్ బాలుడు కారు డ్రైవ్ చేశాడు. వీధి మలుపు వద్దకు మూడేళ్ల బాలిక వచ్చింది. టర్న్ తీసుకుంటున్న కారును చూసి వెనుకకు పరుగెత్తింది. అయితే ఆ బాలుడు ఆ బాలిక పైనుంచి కారు నడిపాడు. అదృష్టవశాత్తు కారు టైరు కింద ఆ చిన్నారి పడలేదు. కారు మధ్యలో పడిన బాలిక దాని వెనుక నుంచి బయటకు వచ్చింది. మరోవైపు ఇది చూసిన స్థానికులు తమ ఇళ్ల నుంచి బయటకు వచ్చారు. కారు దిగిన ఆ బాలుడు, బాలిక గాయపడిందా? అన్నది పరిశీలించాడు. ఇంతలో ఆ చిన్నారి తల్లిదండ్రులు అతడ్ని చుట్టుముట్టి కొట్టారు. ఆ తర్వాత పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మైనర్ బాలుడు నడిపిన కారు యజమానిని గుర్తించి చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారి తెలిపారు. కాగా, ఆ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# బీజేపీ నేత హంతకులు ఎన్‌కౌంటర్‌లో అరెస్ట్



**భోపాల్:** బీజేపీ నేతను హత్య చేసిన నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. నాటకీయ ఎన్‌కౌంటర్ తర్వాత వారిని అదుపులోకి తీసుకున్నారు. పోలీస్ కాల్పుల్లో గాయపడిన హంతకులను హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. మధ్యప్రదేశ్‌లో కాట్నీ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బీజేపీ జిల్లా పిచ్డా మోర్చా మండల అధ్యక్షుడు నీలేష్ రజక్ మంగళవారం హత్యకు గురయ్యారు. కైమోర్‌లోని మార్కెట్ వద్ద బైక్‌పై వెళ్తుండగా ఈ సంఘటన జరిగింది. బైక్‌పై వచ్చిన ముసుగు ధరించిన ఇద్దరు వ్యక్తులు గన్‌తో కాల్పులు జరిపి రజక్‌ను హత్య చేశారు. ఆ తర్వాత అక్కడి నుంచి పారిపోయారు. ఈ సంఘటన నేపథ్యంలో శాంతిభద్రతలు అదుపుతప్పాయి. కాగా, ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పోలీసులు పరిశీలించారు. అక్రమ్ ఖాన్, ప్రిన్స్ జోసెఫ్‌లను నిందితులుగా గుర్తించారు. కాట్నీలోని కబ్ర్వారా సమీపంలో హైస్పీడ్ ఛేజింగ్ తర్వాత పోలీసులు వారిని చుట్టుముట్టారు. నిందితులు కాల్పులు జరుపగా ప్రతిగా కాల్పులు జరిపారు. ఎన్‌కౌంటర్‌లో గాయపడిన అక్రమ్ ఖాన్, ప్రిన్స్ జోసెఫ్‌లను చికిత్స కోసం జబల్‌పూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మరోవైపు లవ్‌జిహాద్ కేసులో జోక్యం చేసుకున్నందుకు నీలేష్ రజక్‌ను నిందితులు హత్య చేసినట్లు బీజేపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సంజయ్ పాఠక్ ఆరోపించారు. ఒక వ్యక్తి తన వెంటపడి వేధిస్తున్నట్లు స్కూల్ బాలిక నీలేష్‌కు ఫిర్యాదు చేసిందని తెలిపారు. దీంతో ఆయన పోలీస్ స్టేషన్‌కు వెళ్లి నిందితుడిపై చర్యలకు డిమాండ్ చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా నీలేష్‌ను రోడ్డు మధ్యలో కాల్చి చంపుతానని నిందితుడు హెచ్చరించాడని, నెలన్నర తర్వాత ఆ విధంగా హత్య చేశాడని సంజయ్ పాఠక్ ఆరోపించారు. అయితే బీజేపీ నేత హత్యలో మరో నిందితుడు ప్రిన్స్ జోసెఫ్‌పై కేసు నమోదైనట్లు తెలుసుకున్న అతడి తండ్రి నెల్సన్ జోసెఫ్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

# మంటల్లో దగ్ధమైన బస్సు డ్రైవర్ అలెర్ట్‌తో ప్రయాణికులు సురక్షితం



**ముంబై:** ప్రైవేట్ ట్రావెల్స్‌కు చెందిన లగ్జరీ బస్సుకు మంటలు అంటుకున్నాయి. అయితే డ్రైవర్ అలెర్ట్‌తో అందులోని ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. అనంతరం ఆ బస్సు మంటల్లో పూర్తిగా కాలిపోయింది. మహారాష్ట్రలో ఈ సంఘటన జరిగింది. ప్రైవేట్ ట్రావెల్స్‌కు చెందిన లగ్జరీ స్లీపర్ బస్సు ముంబై నుంచి జల్నాకు వెళ్తున్నది. బుధవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో నాగ్‌పూర్ జాతీయ రహదారిలో ఆ బస్సుకు మంటలు అంటుకున్నాయి. కాగా, మంటలను గమనించిన డ్రైవర్ హుస్సేన్ సయ్యద్ అలెర్ట్ అయ్యాడు. బస్సును వెంటనే రోడ్డు పక్కన ఆపాడు. అందులో ఉన్న 12 మంది ప్రయాణికులను సకాలంలో నుంచి దించివేశాడు. ఆ తర్వాత ఆ బస్సు మంటల్లో పూర్తిగా కాలిపోయింది. మరోవైపు ఈ సమాచారం తెలుసుకున్న హైవే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలను ఆర్పివేశారు. అంబులెన్సులు కూడా అక్కడకు చేరుకున్నాయి. ప్రయాణికులంతా క్షేమంగా ఉండటంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. కాగా, బస్సు కాలిపోవడానికి కారణం ఏమిటన్నదని దర్యాప్తు చేస్తున్నారు. ఈ సంఘటన వల్ల ఆ జాతీయ రహదారిపై వాహనాలు నిలిచిపోవడంతో ట్రాఫిక్ జామ్ అయ్యింది. మరోవైపు మంటల్లో కాలుతున్న బస్సు వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# ఓటర్ల జాబితా సవరణలు అవసరమే !

ఓటరు నమోదు ప్రక్రియలో లోపాలను సరిచేయడంలో కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికీ పక్కా ప్రణాళిక లు చేపట్టడం లేదు. ఆధార్ తరహాలో పర్మినెంట్ నంబర్ వచ్చేలా, మార్పులు చేర్పులు చేసుకునేలా వ్యవస్థను పటిష్టం చేయడం లేదు. సాంకేతికంగా ఇంతగా అభివృద్ధి చెందిన దశలో ఇసి సాంకేతికతను అందిపుచ్చుకోవడం లేదు. బీహార్‌ల చేపట్టిన ఓటర్ల సవరణ సర్ తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. అయితే అందులో విపక్ష కాంగ్రెస్ పార్టీ కుట్రకోణం కూడా ఉంది. ఓట్లను తొలగిస్తే ప్రజలు తిరుగుబాటు చేయాలి. తమ ఓట్లు గల్లంతు అయ్యాయని చెప్పాలి. కానీ ఎక్కడా ఇలాంటి ఆరోపణలు రాలేదు. ఒకవేళ ఒకటిరెండుచోట్ల వచ్చినా, స్థానిక అధికారులను కలిసి వారు తమ ఓటును పునరుద్దరించుకున్నారు. పెద్ద మొత్తంలో ఓట్లు గల్లంతు అయినట్లుగా ..ఓట్ చోరీ గురించి ఆరోపణలు చేసి, అభాసుపాలయిన రాహుల్ గాంధీ ఎక్కడా ఓట్ల గల్లంతుపై ఒక్కటంటే ఒక్క అఫిడవిట్ దాఖలు చేయలేకపోయారు. సుప్రీం కూడా ఇదే సూచించింది. ఓట్లు గల్లంతయిన వివరాలను సమర్పించాలని కోరితే రాహుల్ ఇప్పటికీ ముందుకు రాలేకపోయారు. అంటే ఇందులో ప్రచారయావ తప్ప నిజాలు లేవని తెలుస్తోంది. ఈ క్రమంలో దేశంలోని మరికొన్ని రాష్ట్రాల్లో సర్ ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టనున్నట్లు భారత ఎన్నికల సంఘం ప్రకటించింది. దేశంలో చనిపోయిన వారి ఓట్లతో పాటు అక్రమంగా చొరబాటు ద్వారా వచ్చిన వారి ఓట్లను గుర్తించి తొలగిచాల్సిందే. ఇందులో ఎలాంటి రాజీపడాల్సిన అవసరం లేదు. మన ఓటర్ల జాబితాలో దేశ విద్రోహశక్తులు చేరి, మన ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేసే చర్యలు వ్యతిరేకించాల్సిందే. రోహింగ్యాలు. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా వచ్చి తిష్టవేసిన వారి ఓట్లను నిర్దాక్షిణ్యంగా తొలగించాల్సిందే. ఎన్నికల పక్రియకు రెండు నెలల ముందు బీహార్‌లో చేపట్టిన ఎస్ఐఆర్‌పై విమర్శలు వెల్లువెత్తడంతో అత్యున్నత న్యాయస్థానంలో పలు కేసులు దాఖలయ్యాయి. విచారణ చేపట్టారు. ఓట్ల తొలగింపు ఆధారాలు చూపుతూ అఫిడవిట్ దాఖలు చేయాలని విపక్షనేత రాహుల్‌కు సుప్రీం సూచించింది. అయితే దీనిపై ఆయన ఒక్క అఫిడవిట్ కూడా దాఖలు చేయలేదు. ప్రస్తుత దశలో వివిధ రాష్ట్రాల్లో 51 కోట్ల మందిపైగా ఓటర్ల వివరాలు నిగ్గుతేల్చే ఎస్ఐఆర్‌ను చేపట్టడం ప్రజాస్వామ్యం పట్ల నిబద్దతను చాటుకోవడంగానే చూడాలి. ఈ వ్యవహారంలో రాజకీయ పార్టీలు తప్పుదోవ పట్టించే ప్రకటనలు మానాలి. స్థానిక సంస్థలకు, రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతున్న ప్రస్తుత తరుణంలో ఎస్ఐఆర్ చేపట్టవద్దని కేరళ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించడం రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నదే. ఇది ఓ రకంగా ఓఎన్నికల సంఘం విధుల్లో తలదూర్చడమే అవుతుంది. ఎవరు ఓటరో కాదో తేల్చుకునే బాధ్యత ఎన్నికల సంఘానిదే. ప్రసాజ్వామ్య వ్యవస్థలో ఓటర్ల జాబితాను ఎప్పటికప్పుడు సరిచేయడం అత్యవసరం. ప్రజలు తమ ఉపాధి, విద్య, ఉద్యోగం తదితర అవసరాల కోసం అనేక ప్రాంతాలకు వెళుతుంటారు. కొంతమంది చనిపోవడం, 18 ఏళ్లు నిండినవారు కొత్తగా నమోదు కావడం కూడా జరుగుతుంది.




ఈ క్రమంలో ఓటర్ల జాబితా ఆధునీకరణ పక్రియ అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంగా, రాజకీయ పక్షపాత రహితంగా, అనుమానాలకు తావివ్వని విధంగా చేపట్టాల్సిందే. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాతమైన ఎన్నికలు భారత రాజ్యాంగ మౌలిక వ్యవస్థకు మూలస్తంభం లాంటిది. వాటిని నిర్వహించే ఎన్నికల కమిషన్ ఈ వ్యవస్థను బలోపేతం చేస్తూ పోవాల్సిందే. అయితే శేషన్ లాంటి వారు ఎన్నికల కమిషనర్‌గా ఉన్న సమయంలో పారదర్శక ఎన్నికలకు అవకాశం ఏర్పడింది. ఆ తరవాత ఎన్నికల కమిషనర్లుగా వచ్చిన వారెవ్వరూ శేషన్ అడుగుజాడల్లో నడవలేదు. ప్రధాని, ప్రతిపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో కూడిన కమిటీ ఎన్నికల కమిషనర్ల నియామకాలను చేపట్టే విధానాన్ని మోడీ ప్రభుత్వం మార్పు చేసింది. సిజెఐని తొలగించి, ఆ స్థానంలో సీనియర్ కేబినెట్ మంత్రిని సభ్యుడిగా చేర్చింది. ఈ విధానం సరికాదని, ఎన్నికల కమిషనర్ల నియామకంలో అధికార పార్టీకి అనుచితమైన అధికారం ఉండకూడదని ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పును పక్కనపెడుతూ పార్లమెంటులో చట్టం చేసింది. బీహార్ ఎస్ఐఆర్ పక్రియపై సుప్రీంకోర్టు తుది తీర్పు ఇవ్వనే లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో తాజాగా దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ చేపట్టడం వల్ల కొందరికి అనుమానాలు రావచ్చు. కానీ ఓటర్ల జాబితాలను నవీకరించుకోవాలన్న సంకల్పాన్ని నిలదీయలేం. కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాల్లో ఏవైనా అభ్యంతరాలను పక్కన పెడితే నిలదీయాలి. అర్హులైన వారి ఓట్లు గల్లంతయితే అడగాలి. అంతేగానీ ప్రక్రియను చేపట్టడాన్ని నిలదీయడం లేదా బహిష్కరించడం ఫెడరలిజానికి గొడ్డలిపెట్టు. ప్రజాస్వామ్యానికి ఏమాత్రం శ్రేయస్కరం కాదు.

## తీర ప్రాంతాలో విపరీతమైన ఆదురుగాలులు

- రానున్న 24 గంటలు భారీ వర్షాలు కురిసే అవకాశం
- అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరికలు

**విశాఖపట్టణం,అక్టోబర్29:** మొంథా తుఫాన్ ప్రభావంతో విశాఖ తీరం వెంబడి ఈదురు గాలులు బలంగా వీస్తున్నాయి. గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచాయి. తుఫాన్ ప్రభావంతో విశాఖలో వర్షం మొదలైంది. మొంథా తుఫాను బలహీనపడి.. తీవ్ర అల్పపీడనంగా మారింది. రానున్న 24 గంటలు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెప్పారు. తుఫాను ప్రభావం పూర్తిగా తొలిగేవరకు నగరవాసులు అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరికలు జారీ చేశారు.మొంథా తుఫాను ప్రభావంతో అనకాపల్లి జిల్లాలో రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు అనకాపల్లిలో శారదా నది ఉధృతంగా ప్రవహిస్తోంది. జిల్లాకు భారీ వర్షాలు పడే సూచనలు చేయడంతో అనకాపల్లి నుండి వివిధ ప్రాంతాలకు వెళ్లే 62 బస్సు సర్వీసులను ఆర్టీసీ అధికారులు రద్దు చేశారు. తుఫాన్ కారణంగా నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలోని శివపురం, లింగాపురం మధ్య రాకపోకలు బంద్ అయ్యాయి. మొంథా తుఫాను ప్రభావంతో ఒంగోలు నగరంలో వెంకటేశ్వర కాలనీ ప్రాంతం నీట మునిగింది. కాలనీలోకి వెళ్లే రహదారులు మొత్తం జలమయం అయ్యాయి. తుఫాన్ ప్రభావం, పంట నష్టంపై ప్రభుత్వం దృష్టి పెడుతోంది. అధికారులు



తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పునరావాసం, ఆహారం, మందులు సరఫరా చేస్తున్నారు. విద్యుత్ పునరుద్ధరణ, చెట్లు తొలగింపు పై త్వరితగతిన చర్యలు తీసుకుంటోంది ప్రభుత్వం. భారీ వర్షాలు కొన్ని జిల్లాల్లో కురుస్తుండడంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు. తుఫాన్ తీవ్రత, తాజా పరిస్థితులపై సీఎం చంద్రబాబు ప్రజలను ఉద్దేశించి మాట్లాడే అవకాశం ఉంది. మొంథా తుఫాను నేపథ్యంలో అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో సోమవారం రాత్రి నుండి బుధవారం వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుంది.మంగళవారం రాత్రి నుండి వర్షానికి తోడు బలమైన ఈదురు గాలులు వేయడంతో మండలంలో లబ్బర్తి, దూసరపాము, కింద్రరోడ్ వయ్యాడు తదితర ప్రాంతాల్లో వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేల కోరడంతో మండలంలో విద్యుత్తుకు 12గంటలుగా అంతరాయం ఏర్పడింది. రహదారికి అడ్డంగా కూలిన వృక్షాలను యుద్ధ ప్రాతిపతికన తొలగించాలనిస్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్,తహశీల్దార్ అల్లు సత్యనారాయణ, ఎంపీడీవో లోకుల యాదగిరిశ్వరరావు, రాజవొమ్మంగి సీఐ గౌరీశంకర్,ఎస్సై శివకుమార్ ఆదేశించారు. మండలంలోని వనకరాయి గ్రామంలో పెద్ద చింతచెట్టు మేకలు కళ్ళంపై కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఒక మేక మృతిచెందగా మిగతా ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్ తెలిపారు. రాజవొమ్మంగి నుండి అడ్డతీగల వెళ్లే రహదారిలో కరెంట్ స్తంభాలపై చెట్లు కూడడంతో విద్యుత్ స్తంభాలను విద్యుత్ శాఖ అధికారులు తిరిగి కొత్తవి ఏర్పాటు చేసే పనిలో నిమగమయ్యారు. భారీ వర్షాలకు ఒట్టిగడ్డ, గింజర్తి, నెల్లిమెట్ల, మాతంగి లబ్బర్తి అనంతగిరి వాగులు పొంగి ప్రవహించడంతో అటుగా వెళ్లే రాకపోకలు నిలిచిపోయాయి. పూర్తిగా వరదలు తగ్గేవరకు ప్రజలు రాకపోకలు సాగించరాదని అధికారులు ప్రజలను కోరారు.మండలంలోని ప్రత్తి,వరి,పొగాకు పంటలు ఈదురు గాలులకు పలుచోట్ల నేలకోరిగాయి. ఈ నేపథ్యంలో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని పలు వాగులను అధికారులు పర్యవేక్షించి వాగులు ఎట్టి పరిస్థితుల్లోనూ దాటకూడదని సూచించారు. వాగుల వద్ద అధికారులు పహార కాశారు. రానున్న రెండు రోజులు తుఫాను ప్రభావంతో వర్షాలు ఎక్కువగా కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు ఇళ్ల నుండి బయటకు రావద్దని,ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని, వద్ధులు చిన్నపిల్లలు గర్భిణీలు బాలింతలు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు, ప్రజలు రైతులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## వరి రైతులను నిండా ముంచేసిన తుఫాన్

- పంటపై ఆశ వదిలేసుకోవాల్సిన పరిస్థితి
- ప్రభుత్వం తమని ఆదుకోవాలని కోరుతున్న రైతులు



**విజయవాడ,అక్టోబర్29:** 'మొంథా' తుఫాన్ వరి రైతులను నిండా ముంచేసింది. భారీ వర్షాలకు ఈదురుగాలు తోడవడంతో పంటనష్టం మరింత పెరిగింది. బాపట్ల, వేమూరు, రేప్లలె, తెనాలి ప్రాంతాలలో వేల ఎకరాలలో వరి నేలవాలిపోయింది. కంకుల దశకు వచ్చిన వరి పంట పూర్తిగా నేలకొరిగింది. వరుసగా వర్షం కురుస్తుండంతో పంటపై రైతులు ఆశ వదిలేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కళ్ల ముందే పంట నాశనం అవుతుండడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం తమని ఆదుకోవాలని కోరుతున్నారు. తుఫాన్ ప్రభావంతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని వరి పంటలకు అపార నష్టం వాటిల్లింది. చేతికి అంది వచ్చిన సమయంలో వరి పంట నేలకొరిగింది. ఆరుగాలం కష్టించి పండించిన వరి పంటలు నేలపాలు కావడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఎకరానికి 30 వేల నుండి 40 వేల రూపాయల వరకు నష్టం వాటినట్టు వాపోతున్నారు. ఎకరానికి 40 బస్తాలు వచ్చే దిగుబడి ఇప్పుడు 10 నుండి 20 బస్తాలు మాత్రమే వచ్చే పరిస్థితి నెలకొందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో మంథా తుఫాను ప్రభావంతో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయ మయ్యాయి. నదీ పరీవాహక ప్రాంతాలలో పూర్తి జాగ్రత్తలు తీసుకుంటున్నాం అని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ అన్నారు. పునరావాస కేంద్రాలు, కొండచరియలు విరిగిపడే ప్రాంతాలలో జాగ్రత్తలు తీసుకుంటున్నా మన్నారు. పంట నష్టాన్ని అంచనా వేసేందుకు డ్రోన్లను వినియోగిస్తున్నామని, బుడమేరు ప్రస్తుతం కంట్రోల్లో ఉందని జిల్లా కలెక్టర్ లక్ష్మీ చెప్పారు. 'మొంథా' తుఫాన్ వరి రైతులను నిండా ముంచేసింది. ఆరుగాలం కష్టించి పండించిన వరి పంటలు నేలపాలు కావడంతో గుంటూరు జిల్లా రైతులు గగ్గోలు పెడుతున్నారు. భారీ వర్షాలకు ఈదురుగాలు తోడవడంతో పంటనష్టం మరింత పెరిగింది. బాపట్ల, వేమూరు, రేప్లలె, తెనాలి ప్రాంతాలలో వేల ఎకరాలలో వరి నేలవాలిపోయింది.

# సహకార స్ఫూర్తితోనే దేశ శ్రేయస్సు

తమిళనాడు అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను ఆ రాష్ట్ర గవర్నర్ తొక్కి పెట్టడంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు, దానిపై భారత రాష్ట్రపతి సుప్రీంకోర్టుకు లేఖ రాయడం వంటివి ఇటీవల కేంద్ర%-%రాష్ట్ర సంబంధాలను మరోసారి చర్చనీయాంశం చేశాయి. ఈ వివాదాన్ని మరింత పెంచాయి. పహల్గాం ఉగ్రదాడి తరువాత దేశమంతా రాజకీయాలకు అతీతంగా, ఐక్యంగా నిలబడింది. కానీ కశ్మీర్‌లో కేంద్ర హెూం మంత్రి జరిపిన సమీక్షా సమావేశానికి మాత్రం ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిని పిలవకపోవడం 'ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలకు మోదీ ప్రభుత్వం ఇస్తున్న విలువ'కు అద్దం పడుతోంది. దేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టే నయా ఉదారవాద ఆర్థిక విధానాలు అమలు కావాలంటే ఏకీకృత మార్కెట్, జీఎస్టీ ఏక పన్ను వంటి కేంద్రీకృత విధానాలు అవసరం. రాష్ట్రాలు వేర్వేరు విధానాలు అవలంబించడం వీటి అమలుకు ప్రతిబంధకంగా ఉంటుంది.కేంద్రం, రాష్ట్రాలు పరస్పర విభేదాలతో కాకుండా సహకారంతో పనిచేయాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేర్కొన్నారు. భారత రాజ్యాంగం ఫెడరల్ వ్యవస్థ అయినా, అమెరికా, కెనడా వంటి క్లాసికల్ ఫెడరల్ వ్యవస్థలతో పోలిస్తే భిన్న స్వభావం కలిగి ఉంది. ఇది సహకార ఫెడరలిజం అనే భావనపై ఆధారపడినా, ఆచరణలో కేంద్రాధిపత్యంగా మారింది. ఈ కారణంగా కాలక్రమంలో కేంద్ర%-%రాష్ట్ర సంబంధాల్లో విభేదాలు, వివాదాలు, ఆర్థిక అసమానతలు, గవర్నర్ల రాజకీయ పాత్ర వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి.నేడు రాష్ట్రాల అభివృద్ధి ప్రాధాన్యాలకు విరుద్ధంగా మోదీ ప్రభుత్వం తన విధానాలను అమలు చేస్తోంది. రాష్ట్రాలను సంప్రదించకుండానే వాటి పరిధిలోని సహకార రంగం, ఉమ్మడి జాబితాలోని విద్య, వైద్యం వంటి రంగాలలో ఏకపక్ష నిర్ణయాలు చేస్తోంది. అంతర్ రాష్ట్ర మండలి అటకెక్కింది. ప్లానింగ్ కమిషన్ రద్దయి, దాని స్థానంలోని నీతీ ఆయోగ్ పూర్తిగా ఏకపక్ష సంస్థగా రూపుదిద్దుకుంది.రాష్ట్ర ప్రభుత్వాలు నడిపే పథకాలకు కేంద్ర నిధులు నిలిపివేయడం లేదా రాజకీయ ప్రేరణతో ఆలస్యం




చేయడం వంటివి సాధారణమయ్యాయి. రాజ్యాంగంలోని ఫైనాన్స్ కమిషన్ సిఫార్సులు, నీతీ ఆయోగ్ సాయంతో వచ్చే నిధుల పంపిణీ పక్షపాత ధోరణితో ఉన్నాయి. ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాలు తాము ఎక్కువ పన్ను వసూలు చేస్తున్నా, తమకు కేంద్రం నుంచి తక్కువ నిధులు వస్తున్నాయని విమర్శిస్తున్నాయి. రాష్ట్రాల అధికారాలను నామమాత్రం చేసి, మోదీ ప్రభుత్వం పెత్తనం చెలాయిస్తోంది. ఫైనాన్స్ కమిషన్ ప్రతి అయిదేళ్లకోసారి కేంద్ర%-%రాష్ట్ర ఆదాయాన్ని పంచుతుంది. జనాభా ఆధారంగా దీనిని పంచడంతో, జనాభా నియంత్రణ పటిష్ఠంగా పాటించిన తమకు నష్టం జరుగుతోందని దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన చెందుతున్నాయి. అంగన్‌వాడీ కేంద్రాలు వంటి కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలలో రాష్ట్రాల వాటాను మోదీ ప్రభుత్వం ఏకపక్షంగా పెంచడం వల్ల పేద రాష్ట్రాలకు భారమవుతోంది. జీఎస్టీ పరిహారం నిలిపివేయడం కూడా రాష్ట్రాల ఆర్థిక స్వాతంత్ర్యంపై ప్రభావం చూపుతోంది. ఈడీ, సీబీఐ, ఐటీ, ఎన్ఐఏ వంటి కేంద్ర సంస్థలు రాష్ట్ర అనుమతి లేకుండా దర్యాప్తులు, అరెస్టులు చేయడం ద్వారా రాజకీయ దుర్వినియోగం జరుగుతోంది. గవర్నర్ పదవిని రాజ్యాంగం 'రాష్ట్ర నామమాత్ర ప్రధాన అధికారి'గా పేర్కొన్నప్పటికీ, వాస్తవంలో అది కేంద్రానికి అనుబంధమైన రాజకీయ సాధనంగా మారింది. కేంద్రం నియమించిన గవర్నర్, చాలాసార్లు ప్రతిపక్ష రాష్ట్ర ప్రభుత్వాలతో విభేదిస్తూ పనిచేస్తున్నారు. బిల్లులను దీర్ఘకాలం అడ్డుకోవడం, సభలో మెజారిటీ నిరూపణపై జోక్యం, ప్రభుత్వం ఏర్పాటు, రద్దు విషయాల్లో రాజకీయ ప్రభావం వంటి వివాదాస్పద నిర్ణయాలకు గవర్నర్లు కేంద్రంగా మారారు. ఇటీవల తమిళనాడు, కేరళ, తెలంగాణ, ఢిల్లీ, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలలో ఇటువంటి ఉదాహరణలు కనిపించాయి.

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# 38ఏళ్ల వయసులో వరల్డ్ రికార్డ్

- వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్ర స్థానానికి రోహిత్
- ఐసీసీ వన్డే క్రికెట్ ర్యాంకింగ్స్ విడుదల



ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ తాజాగా వన్డే క్రికెట్ ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. ఇందులో భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ సంచలనం సృష్టించాడు. ఆస్ట్రేలియాలో వన్డే సిరీస్‌లో అద్భుతమైన ప్రదర్శన తర్వాత అతను వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్ర స్థానానికి చేరుకున్నాడు. ఈ క్రమంలో అతడు టీమ్‌ఇండియా టెస్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను వెనక్కి నెట్టి ఆ స్థానానికి చేరుకున్నాడు. ఇటీవలే ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో కేవలం 8 పరుగులతో బ్యాట్స్‌మెన్‌గా వెనుదిరిగాడు రోహిత్ శర్మ. అయితే రెండో, మూడో మ్యాచ్‌ల్లో అద్భుతంగా రాణించాడు. 2వ వన్డేలో రోహిత్ శర్మ 73 పరుగులు చేయగా.. ముచ్చటగా మూడో వన్డేలో సెంచరీ చేయడమే కాకుండా 121 రన్స్‌తో నాటౌట్‌గా నిలిచాడు. మొత్తం సిరీస్‌లో రోహిత్ శర్మ అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. అతను 3 మ్యాచ్‌ల్లో 202 పరుగులు చేశాడు. శుభ్‌మాన్ గిల్ గతంలో ఐసీసీ వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉన్నాడు. అయితే, ఇప్పుడు అతను మూడో స్థానానికి పడిపోయాడు. గిల్ 745 రేటింగ్ పాయింట్లతో ఉన్నాడు. ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన ఇబ్రహీం జద్రాన్ 764 రేటింగ్ పాయింట్లతో రెండవ స్థానంలో ఉన్నాడు. ఆస్ట్రేలియా సిరీస్ తర్వాత, రోహిత్ శర్మ రెండు స్థానాలు ఎగబాకి 781 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానానికి చేరుకున్నాడు. ఆస్ట్రేలియాతో జరిగిన మూడు వన్డేల సిరీస్ మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీకి అంతగా గుర్తుండిపోయేది కాదు. మూడో వన్డేలో అతను 74 పరుగులు చేసినప్పటికీ.. కోహ్లీ గతంలో వరుసగా రెండు వన్డేల్లో డకౌట్ అయ్యాడు. ఇది అతని ఐసీసీ ర్యాంకింగ్స్‌పై ప్రభావం చూపింది. కోహ్లీ ఒక స్థానం దిగజారి టాప్-5 కంటే ఇంక దిగిపోయాడు. కోహ్లీ ప్రస్తుతం 745 రేటింగ్ పాయింట్లతో ఆరో స్థానంలో ఉన్నాడు. రోహిత్, విరాట్ సుదీర్ఘ విరామం తర్వాత భారతదేశం తరపున ఆడుతున్నారు. ఇద్దరు అనుభవజ్ఞులు ఇప్పుడు దక్షిణాఫ్రికాతో జరిగే వన్డే సిరీస్‌లో ఆడుతున్నారు.



# శ్రేయస్ ఎలాంటి సర్జరీ జరగలేదు

- బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా వెల్లడి

సిడ్నీ వేదికగా జరిగిన ఆసీస్ మ్యాచ్‌లో భారత ఆటగాడు శ్రేయస్ అయ్యర్‌కు తీవ్ర గాయం కావడంతో ఆస్పత్రిలో చేరారు. అతడి ప్లీహానికి గాయమవడంతో అంతర్గతంగా రక్తస్రావం జరిగి ఐసీయూలో చేర్చినట్లు వార్తలు వచ్చాయి. శ్రేయస్ అయ్యర్‌కు శస్త్ర చికిత్స జరిగిందని, కనీసం ఎనిమిది వారాల పాటు విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించినట్లు క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. అయితే శ్రేయస్ పరిస్థితిపై బీసీసీఐ మరోసారి స్పందించింది. శ్రేయస్ పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు పేర్కొంది. అతడు ఎలాంటి సర్జరీ చేయించుకోవడం లేదని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా వెల్లడించారు. 'శ్రేయస్ అయ్యర్ పరిస్థితి బాగానే ఉంది. వైద్యులు అనుకున్న దానికంటే వేగంగా శ్రేయస్ రికవరీ అవుతున్నాడు. డాక్టర్ రిజ్వాన్‌తో నిరంతరం టచ్‌లోనే ఉన్నాం. సిడ్నీ ఆసుపత్రిలోనే భారత జట్టు వైద్యుడు కూడా ఉన్నారు. పూర్తిగా కోలుకుని రావడానికి కనీసం ఎనిమిది వారాలు పడుతుందని అనుకుంటున్నాం. కానీ, శ్రేయస్ తీరును చూస్తే ఇంకాస్త ముందుగానే కోలుకున్నా ఆశ్చర్యపోనక్కర్లేదు. వైద్యులు కూడా శ్రేయస్ పరిస్థితి మెరుగుదల బాగా ఉందని తెలిపారు. ఇప్పటికే అతడు తన రోజువారీ కార్యక్రమాలను చేసుకుంటున్నాడు. గాయం తీవ్రంగా అయి ఉండొచ్చు. కానీ ప్రమాదం నుంచి మాత్రం బయటపడ్డాడు. ఇప్పటికే ఐసీయూ నుంచి శ్రేయస్‌ను సాధారణ రూంకు మార్చారు' అని సైకియా వివరించారు. ఇక శ్రేయస్‌కు శస్త్రచికిత్స జరిగినట్లు సోషల్ మీడియాలో వార్తలు వచ్చాయని సైకియా అన్నారు. కానీ అతడికి ఎలాంటి సర్జరీ జరగలేదని చెప్పారు. అయితే శ్రేయస్ ప్లీహంలో అంతర్గత రక్తస్రావం అయ్యిందని, దానిని ఆపేందుకు భిన్నమైన వైద్య ప్రక్రియను చేపట్టినట్లు తెలిపారు. అందుకే, చాలా త్వరగా రికవరీ అవుతున్నాడని పేర్కొన్నారు. ఇలాంటి గాయాలు ఉన్నప్పుడు కనీసం ఏడు రోజులు ఆసుపత్రిలోనే ఉండాలని అన్నారు. వేగంగా కోలుకుంటున్నప్పటికీ శ్రేయస్ కూడా ఆసుపత్రిలోనే ఉంటాడని సైకియా స్పష్టం చేశారు. సిడ్నీ వేదికగా ఆసీస్‌తో జరిగిన మూడో వన్డేలో క్యాచ్‌ను అందుకునే క్రమంలో శ్రేయస్ అదుపు తప్పి నేలపై పడ్డాడు. దీంతో పక్కటెములకు గట్టి దెబ్బ తగిలింది. వెంటనే బీసీసీఐ మెడికల్ టీమ్ శ్రేయస్‌ను ఆసుపత్రికి తరలించింది. పక్కటెముకల్లో అంతర్గతంగా రక్తస్రావం అయినట్లు వైద్యులు గుర్తించారు. దీంతో అతడిని ఐసీయూలో చేర్చారు. ఇప్పటికే శ్రేయస్ కుటుంబసభ్యులు ఆస్ట్రేలియాకు పయనమైంది. కాగా, ఈ సిరీస్‌కు ముందు అయ్యర్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించారు. తొలి మ్యాచ్‌లో ఫెయిలైన అయ్యర్ రెండో వన్డే హాఫ్ సెంచరీతో రాణించాడు. అడిలైడ్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో అయ్యర్ 61 పరుగులు చేశాడు. ఇక మూడో వన్డేలో ఫీల్డింగ్ చేస్తుండగానే గాయపడ్డాడు.

# తొలి 3 మ్యాచ్‌లకు నితీష్ దూరం



ఇండియాకు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. ఆసియా కప్ 2025 ఫైనల్స్‌కు ముందు గాయపడిన హార్దిక్ పాండ్యా ఇప్పటికీ ఆసీస్ పర్యటనలకు అందుబాటులో లేడు. అతని స్థానంలో తెలుగు తేజం, యువ ఆల్ రౌండర్ నితీష్ కుమార్ రెడ్డిని జట్టులోకి తీసుకున్నారు. కానీ గాయం కారణంగా నితీష్ రెడ్డి తొలి మూడు టీ20 మ్యాచ్‌లకు దూరం కానున్నాడు. సిరీస్ ప్రారంభానికి ముందు భారత్‌కు ఇది మైనస్ పాయింట్ కానుంది. నితీష్ అందుబాటులో ఉంటే అటు బ్యాట్, ఇటు బంతితో జట్టుకు సేవలు అందించేవాడు. బీసీసీఐ ఒక ట్వీట్ చేసింది. "ఆల్ రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి మొదటి 3 టీ20లకు దూరం కానున్నాడు. అడిలైడ్‌లో జరిగిన రెండో వన్డేలో ఎడమ క్వాడ్రిస్ప్ గాయం నుంచి కోలుకుంటున్న నితీష్ రెడ్డి మెడకు సంబంధించిన సమస్యతో బాధపడుతున్నాడు. వైద్య బృందం నితీష్ ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తోంది. నితీష్ త్వరలోనే మ్యాచ్ లకు అందుబాటులోకి వస్తాడని" పేర్కొంది. భారత్ తప్పక గెలవాల్సిన రెండో వన్డేలో రెడ్డి 10 బంతుల్లో 8 పరుగులు మాత్రమే చేసి, 3 ఓవర్ల పాటు బౌలింగ్ చేసి 24 పరుగులు ఇచ్చాడు, అతని ఎకానమీ రేట్ 8.00గా ఉంది. అర్ష్‌దీప్ సింగ్ విషయానికొస్తే, అతని గురించి %దీజజ×% ఎలాంటి అధికారిక అప్‌డేట్ ఇవ్వలేదు. ఎడమచేతి వాటం పేసర్ స్వల్ప ఫిట్‌నెస్ సమస్యతో బాధపడుతున్నట్లు సమాచారం. అడిలైడ్‌లో జరిగిన మ్యాచ్‌లో అతను కొంచెం ఇబ్బంది పడ్డాడు. మెడికల్ స్టాఫ్ వచ్చి గ్రౌండ్ లోకి వచ్చి చెక్ చేసి వెళ్లడం తెలిసిందే.. టీ20 వరల్డ్ కప్ కోసం ఆస్ట్రేలియా జట్టు సన్నద్ధమవుతోంది. టీ20 ఫార్మాట్లో నెంబర్ 1 జట్టు అయిన ఇండియాతో తలపడుతున్నాం. అందుకే ఈ సిరీస్ లో గట్టి పోటీ తప్పదు. టాస్ గెలిస్తే కచ్చితంగా ఫస్ట్ బౌలింగ్ చేయాలనుకున్నాం అని ఆసీస్ తాత్కాలిక కెప్టెన్ మిచెల్ మార్ష్ తెలిపాడు. ఆస్ట్రేలియా): మిచెల్ మార్ష్ (సి), ట్రావిస్ హెడ్, మాథ్యూ షార్ట్, మాట్ రెన్షా, అలెక్స్ కారీ , కూపర్ కానోలీ, మిచెల్ ఓవెన్, నాథన్ ఎల్లిస్, మిచెల్ స్టార్క్, ఆడమ్ జంపా, జోష్ హేజిల్‌వుడ్ భారత్: రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ (సి), విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, అక్షర్ పటేల్, కెఎల్ రాహుల్ , వాషింగ్టన్ సుందర్, హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ.

# వర్షం కారణంగా మొదటి టీ20 రద్దు





## సూర్యకుమార్, శుభ్‌మాన్ గిల్‌ల విధ్వంసం

కాన్‌బెర్రాలో వర్షం క్రికెట్ అభిమానుల ఆనందంపై నీళ్లు చల్లింది. భారత్-ఆస్ట్రేలియా మధ్య జరిగిన మొదటి టీ20 మ్యాచ్ రద్దు అయ్యేందుకు కారణమైంది. వర్షం కారణంగా, కేవలం 58 బంతులు మాత్రమే ఆడగలిగారు. ఈ సమయంలో, టీం ఇండియా ఒక వికెట్ నష్టానికి 97 పరుగులు చేసింది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ -శుభ్‌మాన్ గిల్ ఫోర్లు, సిక్సర్ల వర్షం కురిపించారు. కానీ 10వ ఓవర్‌లో, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం ప్రారంభమైంది. వర్షం ఆగిపోవడానికి గంటన్నర పాటు వేచి ఉన్న తర్వాత కూడా ఆగలేదు. చివరకు చూసిన నిర్వాహకులు మ్యాచ్ రద్దు చేసినట్టు ప్రకటించారు. ఇప్పటికే వర్షం పడుతుందని భావించారు. మ్యాచ్ సకాలంలో ప్రారంభమైనప్పటికీ, ఆరో ఓవర్‌లో వర్షం వచ్చి దాదాపు అరగంట పాటు ఆటను నిలిపివేసింది. ఆ తర్వాత మ్యాచ్‌ను ఒక్కొక్కరికి 18 ఓవర్లకు కుదించారు. వర్షం తర్వాత మ్యాచ్ తిరిగి ప్రారంభమైనప్పుడు, సూర్య, గిల్ దూకుడుగా బ్యాటింగ్ ప్రారంభించారు. ఇద్దరూ ఆస్ట్రేలియన్ బౌలర్లను పూర్తిగా దెబ్బతీశారు, కానీ అకస్మాత్తుగా, 10వ ఓవర్‌లో మళ్ళీ భారీ వర్షం మొదలైంది, మ్యాచ్ తిరిగి ప్రారంభం కాకుండా నిరోధించింది. వర్షం ప్రారంభమైనప్పుడు, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ 24 బంతుల్లో 3 ఫోర్లు, రెండు సిక్సర్లతో 39 పరుగులు చేశాడు. శుభ్‌మాన్ గిల్ 20 బంతుల్లో 4 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 37 పరుగులు చేశాడు. భారత్ కేవలం 9.4 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 97 పరుగులు చేసింది.టాస్ గెలిచిన ఆస్ట్రేలియా కెప్టెన్ మిచెల్ మార్ష్ మొదట బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. అయితే, భారత బ్యాట్స్ మెన్ తన నిర్ణయం తప్పని నిరూపించుకున్నాడు. అభిషేక్ శర్మ 14 బంతుల్లో 19 పరుగులు చేసి నాలుగు ఫోర్లు బాదాడు. నాథన్ అలెన్ అభిషేక్ ను అవుట్ చేశాడు. సూర్యకుమార్ యాదవ్ 24 బంతుల్లో 39 పరుగులు చేశాడు, శుభ్‌మన్ గిల్ 20 బంతుల్లో అజేయంగా 37 పరుగులు చేశాడు. గిల్ నాలుగు ఫోర్లు, ఒక సిక్సర్ బాదగా, సూర్య మూడు ఫోర్లు, రెండు సిక్సర్లు బాదాడు. ఆస్ట్రేలియా తరపున, జోష్ హాజిల్‌వుడ్ 3 ఓవర్లలో 24 పరుగులు ఇచ్చాడు. మాథ్యూ కున్నెమాన్ 2 ఓవర్లలో 22 పరుగులు, మార్కస్ స్టెయిన్స్ 1 ఓవర్లో 10 పరుగులు, నాథన్ ఎల్లిస్ 1.4 ఓవర్లలో 25 పరుగులు ఇచ్చాడు. జేవియర్ బార్ట్లెట్ 2 ఓవర్లలో 16 పరుగులు ఇచ్చాడు. ఆస్ట్రేలియాతో జరిగిన తొలి టీ20లో భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ రికార్డు నెలకొల్పాడు. ఈ విధ్వంసక బ్యాట్స్‌మన్ రెండు సిక్సర్లు కొట్టి, టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో 150 సిక్సర్లు కొట్టిన ప్రపంచంలో ఐదో ఆటగాడిగా నిలిచాడు. ఈ జాబితాలో రోహిత్ శర్మ అగ్రస్థానంలో ఉన్నాడు, అతను ఫార్మాట్ నుంచి రిటైర్ అయ్యే ముందు 159 మ్యాచ్‌ల్లో 205 సిక్సర్లు కొట్టాడు. ఈ మ్యాచ్‌లో మూడో స్థానంలో వచ్చిన సూర్యకుమార్ యాదవ్ తన దూకుడు విధానాన్ని కొనసాగించాడు. 10వ ఓవర్ మూడో బంతికి ఇన్నింగ్స్‌లో తన రెండో సిక్స్‌తో 150వ టీ20ఐ సిక్స్‌ను పూర్తి చేశాడు.

# విరాట్ కోహ్లీకి నం. 1 ప్లేస్

**రోహిత్ శర్మకు సెకండ్ ప్లేస్ ఇస్తాను**


**ఆసీస్ పేసర్ గ్లెన్ మెక్‌గ్రాత్ వెల్లడి**

**టాప్-5 వన్డే బ్యాట్స్‌మెన్ జాబితా విడుదల**



భారత జట్టు ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలో ఉంది. వన్డే సిరీస్ ఇప్పటికే ముగియగా టీ20 సిరీస్ ఈరోజు నుండి ప్రారంభం కానుంది. ఇటీవల మాజీ ఆసీస్ పేసర్ గ్లెన్ మెక్‌గ్రాత్ ఒక జాబితాను విడుదల చేశాడు. భారత జట్టు తరపున రాణించిన టాప్-5 వన్డే బ్యాట్స్‌మెన్‌ల జాబితాను ఆయన వెల్లడించారు. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్‌కు ఇందులో చోటు లభించినప్పటికీ, ఆయన కంటే ముందు ప్రస్తుత తరం ఆటగాళ్లకు స్థానం కల్పించడం ఆశ్చర్యకరం. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, సచిన్, ఎంఎస్ ధోని, యువరాజ్ సింగ్‌లను టాప్-5 భారత వన్డే బ్యాట్స్‌మెన్‌లుగా మెక్‌గ్రాత్ పేర్కొన్నాడు. మాజీ ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ గ్లెన్ మెక్‌గ్రాత్ ఎప్పటివరకు ఉన్న టాప్-5 భారత వన్డే బ్యాట్స్‌మెన్‌ల జాబితాను విడుదల చేశాడు. ఇందులో అతను రోహిత్ శర్మను సచిన్ టెండూల్కర్ కంటే పై స్థానంలో ఉంచడం, మాజీ ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ వీరేంద్ర సెహ్వాగ్‌ను ఆశ్చర్యకరంగా విస్మరించడం చర్చనీయాంశమైంది. మెక్‌గ్రాత్ తన జాబితాలో విరాట్ కోహ్లీకి నం. 1 ప్లేస్ ఇచ్చాడు. ఆ తర్వాత రోహిత్, సచిన్, ఎంఎస్ ధోని, యువరాజ్ సింగ్‌లకు చోటు కల్పించాడు. "ఈ జాబితాలో నేను రోహిత్ శర్మకు సెకండ్ ప్లేస్ ఇస్తాను. వన్డే క్రికెట్‌లో అతని గణాంకాలు చాలా బాగున్నాయి. అతను ఇందులో మూడు డబుల్ సెంచరీలు చేశాడు. వన్డేల్లో 264 పరుగుల అత్యధిక వ్యక్తిగత స్కోరు రికార్డు కూడా అతని పేరు మీద ఉంది. అతను ఇప్పటివరకు 276 మ్యాచ్‌లలో 11,000 కంటే ఎక్కువ పరుగులు చేశాడు. టెస్ట్‌లతో పోలిస్తే, అతను వన్డేల్లో మెరుగ్గా రాణించాడు. రోహిత్ ఒక క్లాస్ ప్లేయర్. అందుకే నేను అతనికి సెకండ్ ప్లేస్ ఇచ్చాను. ఈ జాబితాలో విరాట్ కోహ్లీ కాకుండా మరెవరికైనా ఫస్ట్ ప్లేస్ ఇవ్వడం చాలా కష్టం. అతని స్ట్రైక్ రేట్, యావరేజ్ అద్భుతం" అని మెక్‌గ్రాత్ విశ్లేషించాడు. "నా నం.2 రోహిత్ శర్మ. వన్డే క్రికెట్‌లో అతని గణాంకాలు, అతను ఆడిన తీరు అద్భుతం. మూడు డబుల్ సెంచరీలు, 264 పరుగుల అత్యధిక స్కోరు చాలు. తను ఎంత గొప్ప ప్లేయరో చెప్పడానికి. 276 మ్యాచ్‌లలో 11,000 కంటే ఎక్కువ పరుగులు. వన్డే స్పెషలిస్ట్ అని తన మీద ముద్రపడింది. టెస్ట్ క్రికెట్‌లో అతని గణాంకాలు మరింత మెరుగ్గా ఉండాల్సింది. ఎందుకంటే అతను ఒక క్లాస్ ప్లేయర్. నేను అతన్ని నం.2 లో ఉంచుతాను" అని అన్నారు. దాదాపు ఏడు నెలల తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లోకి తిరిగి వచ్చిన రోహిత్ శర్మ, ఆస్ట్రేలియాపై జరిగిన వన్డే సిరీస్‌లో ఆకట్టుకున్నాడు. అతను ఒక సెంచరీ, ఒక హాఫ్ సెంచరీ సాధించి, మ్యాన్ ఆఫ్ ది సిరీసుగా నిలిచాడు. ఈ క్రమంలో ఆస్ట్రేలియా గడ్డపై వన్డేల్లో 1000 పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌గా రికార్డు సృష్టించాడు. ఆస్ట్రేలియాపై వన్డేల్లో 2500 పరుగులు చేసిన రెండవ బ్యాట్స్‌మెన్‌గా కూడా రోహిత్ నిలిచాడు. ఆస్ట్రేలియాపై రోహిత్‌కు స్వదేశంలో, ఆస్ట్రేలియాలో చాలా మంచి వన్డే బ్యాటింగ్ రికార్డు ఉంది. అతను 2013లో బెంగళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియంలో వారికి వ్యతిరేకంగా తన మొదటి డబుల్ సెంచరీ (209) సాధించాడు. ఆస్ట్రేలియాలో ఆస్ట్రేలియాపై ఐదు వన్డే సెంచరీలు ఉన్నాయి. ఇటీవల ముగిసిన భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో రోహిత్ మూడు మ్యాచ్‌లలో ఆడి, 8, 73, 121 పరుగులు సాధించి, అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డును గెలుచుకున్నాడు.

# సినిమాలకు సూపర్‌స్టార్ గుడ్ బై?.. కోలీవుడ్‌లో మళ్లీ హాట్ టాపిక్!



భారతీయ సినీ పరిశ్రమలో 'సూపర్‌స్టార్' అనే పదానికి చిరునామాగా నిలిచిన రజనీకాంత్ సినిమాల నుంచి తప్పుకోనున్నారా? ఆయన రిటైర్మెంట్‌పై కోలీవుడ్ వర్గాల్లో మరోసారి జోరుగా చర్చ జరుగుతోంది. 75 ఏళ్ల వయసులోనూ యువ హీరోలతో పోటీపడుతూ బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్న తలైవా, త్వరలోనే నటనకు స్వస్తి పలకనున్నారనే వార్తలు ఆయన అభిమానులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి.ప్రస్తుతం రజినీకాంత్ 'జైలర్' చిత్రానికి సీక్వెల్‌గా వస్తున్న 'జైలర్ 2' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ సినిమా తర్వాత గతంలో 'అరుణాచలం' వంటి బ్లాక్‌బస్టర్ అందించిన దర్శకుడు సుందర్ సి దర్శకత్వంలో ఓ ప్రాజెక్టుకు అంగీకరించినట్లు సమాచారం. ఆ తర్వాత లోకనాయకుడు కమల్ హాసన్‌తో కలిసి, దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ తెరకెక్కించే భారీ మల్టీస్టారర్‌లో నటించనున్నారు.
అయితే, ఈ చిత్రమే రజనీకాంత్ కెరీర్‌లో చివరి సినిమా కాబోతోందని తమిళ సినీ వర్గాల్లో గట్టిగా ప్రచారం జరుగుతోంది.ఇటీవల కాలంలో రజనీకాంత్ ఆధ్యాత్మికత వైపు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు. సినిమాల మధ్య విరామం దొరికినప్పుడల్లా హిమాలయాలకు వెళ్తుండటంతో ఆయన రిటైర్మెంట్ వార్తలకు మరింత బలం చేకూరుతోంది. అయితే, 'నా ఊపిరి ఉన్నంతవరకు నటిస్తూనే ఉంటాను' అని సూపర్‌స్టార్ గతంలో పలుమార్లు స్పష్టం చేశారు. గతంలోనూ ఇలాంటి వదంతులు వచ్చినప్పటికీ, అవన్నీ అవాస్తవాలని తేలిపోయాయి. అయినప్పటికీ, తాజా ప్రచారంతో ఈసారి ఆయన కచ్చితంగా రిటైర్మెంట్ నిర్ణయం తీసుకుంటారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి.ఈ వార్తలతో ఆయన అభిమానులు తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు. "తలైవా లేకుండా తమిళ సినీ పరిశ్రమను ఊహించుకోలేం" అంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. మరి ఈ వదంతులపై రజనీకాంత్ లేదా ఆయన ప్రతినిధులు స్పందిస్తారో, లేక ఎప్పటిలాగే మౌనంగా ఉంటారో వేచి చూడాలి

# చిరుతో సినిమా నా కల..

## మాళవిక మోహనన్



మెగాస్టార్ చిరంజీవి, డైరెక్టర్ బాబీ కాంబినేషన్‌లో రాబోతున్న 'మెగా 158' సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్నట్లు వస్తున్న వార్తలపై నటి మాళవిక మోహనన్ స్పష్టత ఇచ్చారు. ఆ వార్తల్లో ఎలాంటి నిజం లేదని, అవన్నీ వదంతులేనని ఆమె తేల్చిచెప్పారు. ఈ మేరకు సోషల్ మీడియా ద్వారా ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు."మెగా 158 చిత్రంలో నేను నటిస్తున్నట్లు ఆన్‌లైన్‌లో ప్రచారం జరుగుతోంది. ఐకానిక్ స్టార్ చిరంజీవి గారితో ఏదో ఒక రోజు స్క్రీన్ పంచుకోవాలనే కోరిక నాకు బలంగా ఉంది. కానీ, ప్రస్తుతానికి నేను ఆ ప్రాజెక్ట్‌లో భాగం కావడం లేదు. దయచేసి ఆ వదంతులను నమ్మవద్దు" అని మాళవిక తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఆమె ప్రకటనతో చిరంజీవి సరసన నటించబోయే హీరోయిన్‌పై గత కొద్ది రోజులుగా సాగుతున్న ఊహాగానాలకు తెరపడినట్లయింది.
'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత చిరంజీవి, బాబీ కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో 'మెగా 158'పై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా త్వరలోనే సెట్స్‌పైకి వెళ్లనుంది. మాళవిక స్పష్టత ఇవ్వడంతో ఈ చిత్రంలో నటించబోయే అసలు కథానాయిక ఎవరనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. దీనిపై చిత్ర బృందం త్వరలోనే అధికారిక ప్రకటన చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# తీర ప్రాంతంలో రౌడీ-రాణీ మధ్య రొమాన్స్!




విజయ్ దేవరకొండ, కీర్తి సురేష్ జంటగా రవి కిరణ్ కోలా దర్శకత్వంలో రౌడీజనార్దన్ తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. గ్రామీణ నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామాగా రూపొందుతుంది. ప్రేమ, రాజకీయం అంశాలను ఆధారంగా చేసుకుని అల్లిన స్క్రిప్ట్ ఇది. ఇందులో విజయ్ పాత్ర మాస్ కోణంలో ఉంటుందని..హీరో పాత్రకు ధీటుగా హీరోయిన్ రష్మిక పాత్ర కూడా ఉంటుందని ప్రచారంలో ఉంది. జనార్దన్ పాత్ర రౌడీ తరహాలో ఉంటే? రౌడీ రాణిలా కీర్తి పాత్ర ఉంటుందని వినిపిస్తోంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించి షూటింగ్ అప్ డేట్ తెరపైకి వచ్చింది. రొమాన్స్ పీక్స్ లో ఉంటుందా: ప్రస్తుతం మహారాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న ఓ తీర ప్రాంతంలో చిత్రీకరణ జరుపుకుంటోంది. ఇదే సినిమాకు సంబంధించిన తొలి షెడ్యూల్ గా వినిపిస్తోంది. దీనిలో భాగంగా విజయ్-కీర్తి సురేష్ లపై రొమాంటిక్ సన్నివేశాలు చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. రొమాన్స్ నేపథ్యంలో వచ్చే సన్నివేశాలు సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా ఉంటాయంటున్నారు. ఇద్దరి మధ్య రొమాంటిక్ సన్నివేశాలు రెగ్యులర్ రొమాన్స్ కు భిన్నంగా ఉంటాయని చెబుతున్నారు.
రొమాంటిక్ సన్నివేశాలు విజయ్ దేరకొండకు కొత్తేం కాదు. ఇప్పటి వరకూ నటించిన చాలా సన్నివేశాల్లో రొమాంటిక్ సన్నివేశాల్లో తనదైన మార్క్ వేసాడు. రొమాంటిక్ భామగా కనెక్ట్ అవుతుందా: అర్జున్ రెడ్డి%-, -%గీతగోవిందం%-, -%డియర్ కామ్రేడ్ సహా చాలా చిత్రాల్లో తనదైన మార్క్ వేసాడు. కానీ కీర్తి సురేష్ మాత్రం రొమాంటిక్ హీరోయిన్ గా ఇంతవరకూ హైలైట్ కాలేదు. తొలి నుంచి అమ్మడు డీసెంట్ పాత్రలు పోషించుకుంటూ వచ్చింది. హీరోలతో రొమాంటిక్ సన్నివేశాలున్న సినిమాలకు దూరమైంది. ఆ రకంగా చాలా అవకాశాలు కూడా కోల్పోయింది. హీరోయిన్ల రేసులో వెనుకబాటుకు కారణం కూడా అదే. కానీ సర్కారు వారి పాట నుంచి కీర్తి కూడా పంథా మార్చింది. గ్లామర్ బ్యూటీ గాహైలైట్ అయ్యే ప్రయత్నాలు మొదలు పెట్టింది. కానీ ఆ తర్వాత ఆ రకంగా తనను ప్రూవ్ చేసుకునే అవకాశాలు రాలేదు. రెట్టింపు క్రేజ్ తథ్యం: దసరా లో మాస్ పాత్ర పోషించినా? అందులో రొమాంటిక్ యాంగిల్ హైలైట్ కాదు. భోళా శంకర్ లో సిస్టర్ పాత్రకే పరిమితమైంది. బాలీవుడ్ సినిమా బేబి జాన్ లో అటెంప్ట్ చేసింది. కానీ అది హిందీ సినిమా కావడంతో తెలుగు వరకూ చేరలేదు. ఈ నేపథ్యంలో రౌడీ జనార్దన్ రూపంలో రొమాంటిక్ భామగా ప్రూవ్ చేసుకునే అవకాశం వచ్చింది. వివాహ బంధంలోకి అడుగు పెట్టిన నేపథ్యంలో నటిస్తోన్న తొలి రొమాంటిక్ చిత్రం కూడా ఇదే అవుతుంది. కీర్తి సురేష్ రొమాంటిక్ రోల్స్ తో యువతకు కనెక్ట్ అయితే అమ్మడి క్రేజ్ రెట్టింపు అవుతుందడనంలో ఎలాంటి సందేహం లేదు.



# ఒకేరోజు రెండు బ్లాక్ బస్టర్ సినిమాలు ఓటీటీలో!

ఒకే రోజున రెండు బ్లాక్ బస్టర్ సినిమాలు ఓటీటీ ఫ్లాట్ ఫామ్ పైకి రావడానికి సిద్ధమయ్యాయి. ఒకటి రిషబ్ శెట్టి కథానాయకుడిగా నటించిన 'కాంతార చాప్టర్ -1' అయితే, మరొకటి కల్యాణి ప్రియదర్శన్ ప్రధానమైన పాత్రను పోషించిన 'లోకా -చాప్టర్ 1: చంద్ర'. ఒకటి 800 కోట్లకుపైగా వసూళ్లను రాబట్టిన కన్నడ సినిమా అయితే, మరొకటి 300 కోట్లకి పైగా కొల్లగొట్టిన మలయాళ మూవీ. ఈ రెండు సినిమాలు ఈ నెల 31వ తేదీ నుంచి ఓటీటీ ప్రేక్షకులను పలకరించనున్నాయి.'కాంతార చాప్టర్ -1' సినిమా ఓటీటీ హక్కులను అమెజాన్ ప్రైమ్ వారు దక్కించుకున్నారు. ఈ నెల 31వ తేదీ నుంచి ఈ సినిమాను కన్నడతో పాటు, తెలుగు .. తమిళ .. మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ చేయనున్నారు. 'కాంతార' అడవులను ఆక్రమించడానికీ .. అక్కడి గిరిజనులను అణగదొక్కడానికి ఒక రాజు ప్రయత్నిస్తాడు. అడవినీ .. తనవారిని కాపాడుకోవడానికి ఆ నాయకుడు ఏం చేశాడు? అనేదే కథ. ఇప్పటికీ థియేటర్స్ లో ఆడుతున్న ఈసినిమా ఓటీటీ కి వస్తుండటం విశేషం. ఇక 'లోకా -చాప్టర్ 1: చంద్ర' విషయానికి వస్తే, దుల్కర్ సల్మాన్ నిర్మించిన ఈ సినిమాకి డొమినిక్ అరుణ్ దర్శకత్వం వహించాడు. ఈ సినిమాలో చంద్ర అనే పాత్రలో కల్యాణి ప్రియదర్శన్ నటించింది. అతీంద్రియ శక్తులను దాచిపెట్టి ఒక సామాన్య యువతిగా రోజులు గడుపుతూ ఉంటుంది.





# గ్లోబల్‌గా ఇది పవర్ స్టార్ స్టామినా..!



పవన్ కళ్యాణ్ హీరోగా సాహో సుజీత్ దర్శకత్వంలో వచ్చిన ఓజీ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. రెగ్యులర్ సినీ ప్రేక్షకులు పెదవి విరిచినా, పవన్ కళ్యాణ్ వీరాభిమానులు మాత్రం ఓజీ సినిమాను నెత్తిన ఎత్తుకున్నారు. తెలుగు రాష్ట్రాల్లో రెండు వారాల పాటు ఓజీ ఫీవర్ ఓ రేంజ్ లో ఊపేసిన విషయం తెల్సిందే. ఓజీ సినిమాను కేవలం ఫ్యాన్స్ కోసమే అన్నట్లుగా దర్శకుడు సుజీత్ రూపొందించిన తీరు, దానికి తమన్ అందించిన సంగీతం మరో లెవల్ అన్నట్లుగా చెప్పుకోవచ్చు. తమన్ ప్రతి సీన్‌కు ఇచ్చిన ఎలివేషన్ చూసి చాలా మంది షాక్ అయ్యారు. పవన్ ఫ్యాన్స్ ను ఇప్పటి వరకు ఈ స్థాయిలో ఊపేసింది ఎవరూ లేరు అంటూ తమన్, సుజీత్ గురించి సోషల్ మీడియాలో ప్రముఖంగా చెప్పుకుంటున్నారు. ఇప్పుడు ఓజీ ఓటీటీలో సందడి చేస్తోంది. పవన్ కళ్యాణ్ ఓజీ నెట్‌ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్... ప్రముఖ ఓటీటీ నెట్‌ఫ్లిక్స్‌లో ఓజీ సినిమా స్ట్రీమింగ్ ఇప్పటికే మొదలైంది. థియేట్రికల్ రిలీజ్ అయిన నాలుగు వారాల తర్వాత ఈ సినిమాను ఓటీటీలో నెట్‌ఫ్లిక్స్ స్ట్రీమింగ్ మొదలు పెట్టింది. థియేట్రికల్ రిలీజ్ సమయంలో చూసిన ప్రేక్షకులు, చూడని ప్రేక్షకులు అంతా కూడా నెట్‌ఫ్లిక్స్ లో ఓజీ ని తెగ స్ట్రీమింగ్ చేయడం ఖాయం అని మొదటి నుంచే అంతా అనుకున్నారు. అనుకున్నట్లుగానే ఓటీటీ లో ఓజీ సినిమాకు అద్భుతమైన స్పందన దక్కింది. నెట్‌ఫ్లిక్స్ ఇచ్చిన స్టాట్స్ ప్రకారం 23 అక్టోబర్ నుంచి 26 అక్టోబర్ వరకు ఏకంగా 3.2 మిలియన్‌ల వ్యూస్ ఓజీ సినిమా సొంతం చేసుకుంది.